UTF

ఐక్య ఉపాధ్యాయ

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY



సామాన్యులే సమిధలుగా - సాగుతోంది ప్రభుత్వ రథం
వాగ్దానాల వరాలు కాదు - వడ్డించినవి తగ్గించండి ముందు.

V.S. Prakash

అక్టోబరు 1995
వెల : రు. 3.50

సంపుటి : 21
సంచిక : 10

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
అధికార పత్రిక

జిల్లాలలో ధర్నా దృశ్యాలు



విజయనగరం జిల్లా జియ్యమ్మవలసలో ధర్నా



తూర్పు గోదావరి జిల్లా ముమ్మడివరం ధర్నా

తూర్పు గోదావరి జిల్లా గోకవరం ధర్నా

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం ధర్నా

తూర్పు గోదావరి జిల్లా రాయవరం ధర్నా

పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమల ధర్నా

పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు ధర్నా

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం పట్టణ ధర్నా

పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండల ధర్నా

కృష్ణాజిల్లా అవనిగడ్డ మండల ధర్నా

కృష్ణాజిల్లా నందిగామ మండల ధర్నా

కృష్ణాజిల్లా విస్సన్నపేట ధర్నా

IUV01A343

IKYA UPADHYAYA

YEARLY
SUBSCRIPTION 40.00
SINGLE COPY 3.50

IKYA UPADHYAYA
Palaparthivari Street,
Vijayawada - 520 002.

ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం

కొమ్మారెడ్డి కేశవరెడ్డి
ప్రధాన సంపాదకులు

అప్పారి వెంకటస్వామి
దాచూరి రామిరెడ్డి
మోతుకూరి నరహరి
నాగటి నారాయణ

సంపుటి -21 అక్టోబరు, 1995 సంచిక -10

మాటలు కాదు చేతలుకావాలి

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ నారాచంద్రబాబునాయుడు పదవీబాధ్యతలు స్వీకరించారు. అధికారానికి వచ్చిన ప్రతివారు, ప్రజలను ఆకట్టుకునే దానికి, అనేక వాగ్దానాలు చేయడం పరిపాటి. ఆ బాటలోనే నూతన ముఖ్యమంత్రిగారు వాగ్దానాల వరాలు, హామీల కోటలు కడుతున్నారు.

ప్రజలు అలాంటివి వినివిని విసిగెత్తిపోయారు, చూసిచూసి కళ్ళు కాలుకాచి పోయాయి. హామీలు యిచ్చినప్పుడు వున్న చిత్త శుద్ధి అమలుపరిచే టప్పటికి లేక పోతుండడంతో, అంతా ఇంతే కామోసు అనే నిర్లప్తతలో పడిపోతున్నారు.

యువ ముఖ్యమంత్రి గారు ఇటీవలి చర్చలలోను సమా వేశాలలోనూ, ప్రకటనలలోను క్రొత్త దనం చూస్తూన్న మాట వాస్తవం. ప్రజలలో కొత్త ఆశలు చిగురించటం గమనిస్తున్నాం పరిశుద్ధమయిన పాలనతో పనిచేసే ప్రభుత్వంగా నిరూపిస్తానని, మూడు లక్షల యిళ్ళు, మూడులక్షల పట్టాలు, 70 వేల ఎకరాల భూమి పంపకం, ధరల తగ్గింపు లాంటివి చేస్తానంటున్నారు..

అధికారం కేంద్రం చేతిలో ఎంత కేంద్రీకరించబడినా, పదిలక్షల ఎకరాల్ల భూపంపకం, కౌలుదారీ చట్టం అమలు, నిత్య జీవితావసర వస్తువుల సక్రమ పంపిణి, గ్రామ ప్రాంతాలకు నిజమైన అధికారాలతో పంచాయితీ వ్యవస్థ, విద్యా రంగంలో ప్రశాంత వాతావరణం పాదు కొల్పిన పశ్చిమ బెంగాలు ఆదర్శం ఒకసారి పరిశీలించడం మంచిది.

గత ప్రభుత్వం ప్రజలపై అనేక భారాలు మోపింది. కనీవినీ ఎరుగని రీతిలో విద్యుత్ చార్జీలు పెంచింది బస్సు రేట్లు భారీగానే వడ్డించింది వ్యాట్‌టేక్సు ఆధారంగా అన్ని సరుకుల ధరలు అమాంతం పెరిగాయి. నీటి తీరువా మూడు రెట్లు పెరిగింది. నిత్య జీవితావసర వస్తువులు నింగిని తాకాయి.

ఇవన్నీ చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రిగావున్న గత ప్రభుత్వం వేసిన వడ్డింపులు. వాటిని రద్దు చేయకుండా, క్రొత్త కొత్త హామీలు యిచ్చినా, అవన్నీ అమలు జరుగుతాయని ప్రజలు విశ్వసించలేరు. అందుకే గతంలో అధికంగా విధించిన అన్ని పన్నులను ముందుగా రద్దు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగార్కి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇటీవల ముఖ్యమంత్రిగార్ు వర్తక ప్రముఖులతో చర్చల సందర్భంగా, వర్తకులను వేధించుతున్న చట్టాలు నిలుపుదల చేస్తాము, నిషా చట్టాలు రద్దుచేస్తాము. స్వచ్ఛందంగా ధరలు తగ్గించండి అంటూ ధర్మ పన్నాలు చెప్పారు మంత్రాలకు చింతకాయలు రాలతాయని ఆశించడం, ఆశాబంగమే అవుతుంది.

అసలు అనర్థాల కన్నిటికి మూల కారణమైన ప్రయివేటైజేషన్‌ను ముఖ్యమంత్రి విడనాడలేదు నిరుద్యోగాన్ని పెంచి, ధరల పెరుగుదలకు కారణమైన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు విడనాడనిదే దేశానికి గాని, రాష్ట్రానికిగాని విముక్తి కలుగదు

సంపాదకీయం

రామకృష్ణారావు కమిటీ రిపోర్టు ఆధారంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యాబిల్లు నిలుపుదల చేసి తిరిగి చర్చల తర్వాత బిల్లు గురించి ఆలోచిస్తానని ప్రకటించారు కిలో రెండు రూపాయిల బియ్యము, సారా నిషేధము యధాప్రకారం అమలు జరుపుతానన్నందుకు అభినందనలు, అందుకు మా పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము.

కాబట్టి శ్రీ చంద్రబాబు నాయుడు అధిక ధరలతో అతలాకుతలమై పోతున్న ప్రజలను ఆదుకోవాలని, బకాయిపడ్డఇన్ కంటేక్సు లాంటివి వసూలు చేయాలని.పేదలపై విధించిన పన్నులు రద్దుచేయాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తక్షణం పూను కోవాలని, మాటల ప్రభుత్వంగా కాక చేతల ప్రభుత్వంగా రుజువు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

వార్తాప్రపంచం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం చీలి 190 సభ్యులు గల తెలుగుదేశం పార్టీ అధినేతగా శ్రీ చంద్రబాబు నాయుడు అధికారంచేపట్టారు. శ్రీ యన్.టి.రామారావు నాయకత్వంలో 30మంది యం.యల్.ఏ.లు మాత్రం మిగిలారు.

శ్రీయన్.టి.రామారావు భార్య శ్రీమతి లక్ష్మీపార్వతి, రాజ్యాంగేతర శక్తిగా తెలుగుదేశ ప్రభుత్వంలో అధికారం చలాయిస్తున్నారని, మొదటి నుండి వున్న కార్యకర్తలను కాకుండా ఇతరులకు పదవులు కట్టబెట్టారని ఆమెను పార్టీకి, ప్రభుత్వానికి దూరంగా వుంచాలని చేసిన విన్నపాలు విఫలంకాగా తిరుగుబాటు జరిగింది. చివరికి బసవతారకం కేన్సర్ ఆస్పత్రి నిర్మాణ ట్రస్టుకు కూడా ఆమె మేనేజింగు ట్రస్టీగా వ్యవహరిస్తున్నారని, కుటుంబసభ్యులు కూడా తిరుగుబాటు చేశారు.

చివరకు గవర్నరు బల నిరూపణ అసెంబ్లీలో జరుపాలని నిర్ణయించగా, ఆస్పత్రి నుండి రామారావు రాజీనామా పంపగా, గవర్నరు ఆమోదించి చంద్రబాబుచేత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

పంజాబ్‌లో ప్రభుత్వ మార్పిడి

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ బియాంత్‌సింగ్, సెక్రటేరియట్ వద్ద ఆగష్టు 31 బాంబుప్రేలుడులో మరణించిన కారణంగా శ్రీహరిచరణసింగ్‌బ్రార్ ముఖ్యమంత్రిగా సెప్టెంబరు 8న ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రశాంతంగా వుందనుకున్న పంజాబ్‌లో సిక్కు తీవ్రవాదులు కారుబాంబు ప్రయోగించి ఈ హత్యకు పూనుకున్నారు.

తమిళ మహారాణి ఇంట వివాహం

ఈ శతాబ్దంలోనే అత్యంత వైభవంగా తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత దత్తపుత్రుడు సుధాకరన్ సినీనటుడు శివాజీ గణేశన్ మనుమరాలు సత్యవేణిల వివాహం రంగరంగ వైభవంగా 7.9.95న జరిగింది.

పెండ్లికి ఆహ్వాన పత్రికలు రెండులక్షలకు పైగా అచ్చువేశారు. ఒక్కొక్క పెండ్లికార్డుతో బంగారుపూత పూసిన వెండిపళ్లెం, పట్టుపంచె, పట్టుచీర, బంగారు పూతపూసిన వెండికుంకుమ భరిణలతో మొత్తం 25వేల విలువ గలవి కొందరికి; రెండవస్థాయివారికి పట్టుపంచ, పట్టు చీర, వెండి కుంకుమ భరిణ ఇది ఐదువేల ఖరీదు గలది; మూడవస్థాయి వారికి కుంకుమభరిణ, హల్వాపేకెట్ 500 విలువ గలవి పంచారు. పెండ్లి ఏర్పాట్లు, భోజనాలకు మద్రాసులోని యం.ఆర్.సి.నగర్‌లోని 50ఎకరాలస్థలంలో ఆకాశమంత పందిరి వేశారు. జయలలిత ఇంటి నుండి వివాహవేదిక వరకు వేల అరటిచెట్లతో తోరణాలతో అలంకరించారు.

పెండ్లి పందిరి అలంకరణకు ఐదుకోట్లు, పెండ్లి పందిరిప్రక్క నాల్గు ఎ.సి.గృహాలు నిర్మించారు. దీనికి కోటి రూపాయలు, జయకటౌట్లు విద్యుద్దీపాల అలంకరణకు ఆరుకోట్లు బాణాసంచాకు 50లక్షలు, పెళ్ళివంటలు మూడువేల మంది వంటవాళ్ళు చేశారు. 16రకాల తాలింపులు, వెయ్యిటన్నులు ఆవునెయ్యి, ఆరువేల టన్నుల వంటచెరుకు వాడారు. కేరళ నుండి ఐదులక్షల అరటి ఆకు, పదిలక్షల కొబ్బరికాయలు తెప్పించారు.

జయలలిత కోటి రూపాయిల నగలు ధరించారు. పెండ్లి కుమారునికి ఐదులక్షల రూపాయల డ్రస్సు, మూడులక్షల రూపాయల తలపాగా, షేర్వాణికి ఐదులక్షలు ఖర్చయింది. రవ్వల ఉంగరాలు, వజ్రాలు పొదిగిన గడియారం వీటన్నింటికి కోటి రూపాయలు ఖర్చయింది. బంగారు చీరవజ్రాలనగలతో పెండ్లి కుమార్తె వెలిగిపోయిందని అందరూ అనుకుంటున్నారు. దానికెన్ని కోట్లో తెలియదు.

వందకోట్లవరకు ఖర్చయిన ఈ వివాహ ఏర్పాట్లపై ఆదాయ పన్నుశాఖ అధికారులు నోటీసు జారీచేసినట్లు తెలిసింది.

శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు అస్తమయం

శ్రీనివాసరావు గారు 1914లో విజయవాడలో కాట్రగడ్డ గంగయ్య అక్కమ్మ గార్లకు జన్మించారు 1932లో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. స్వతంత్ర పోరాటంలో అనేక ఉద్యమాల లో పాల్గొని లాఠీచార్జీలకు కూడా గురయినారు.

సారథి స్టూడియో నిర్మాతగా, సారథి సంస్థ పేరుతో అభ్యుదయ చిత్రాల నిర్మాతగా, నవయుగ ఫిల్మ్ సంస్థ అధినేతగా అనేక మంచి చిత్రాల పంపిణీ చేశారు. వ్యాపార వేత్తగా వుంటూనే అభ్యుదయ ఉద్యమాలకు అనేక రకాలుగా సహకరించారు.

విజయవాడలో జరిగిన యు.టి.యఫ్. నాల్గవ విద్యా వైజ్ఞానిక మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వుండి దాని జయప్రదానికి సహకరించారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా వుండి చక్కని సందేశం అందివ్వడమే గాక, ప్రతి సదస్సులో పాల్గొని, చాలా బాగున్నాయని ప్రశంసించారు. వారి మరణానికి యు.టి.యఫ్. ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేస్తున్నది.

చదవవలసిన ముఖ్య పుస్తకాలు

విద్యాబిల్లు-రామకృష్ణారావు కమిటీ రిపోర్టు నేటి పరిస్థితులలో అందరు చదివి, అర్థంచేసుకొనవలసిన పుస్తకం. ఎదురు తిరిగి పోరాడవలసిన సమయం. మరెందుకు జాప్యం? వెల రూ.3.00లు మాత్రం, పోస్టు ద్వారా కావలసిన వారు రూ.4.00లు యం.ఓ.చేయండి.

యు.టి.యఫ్. నిబంధనావళి

కార్యకర్తలందరిచేతిలో వుండవలసిన మన సంఘనిబంధనావళి, పాలసీ స్టేటుమెంటు. నిర్మాణ విషయాల తోపాటు, మనసూత్రాలు పొందుపరచిన పుస్తకం. వెల రూ.2.00లు పోస్టు ద్వారా కావలసినవారు రూ.300లు యం.ఓ.ద్వారా పంపించండి.

అధ్యాపక దర్శిని XII

మనం నిత్యం ఎదురు చూస్తున్న పుస్తకం, ఎట్టకేలకు వెలువడింది. 404 పేజీల పుస్తకం, రూ. 30లు వెంటనే యం.ఓ. చేసిన పుస్తకం పోస్టు ద్వారా పంపగలం.

మేనేజరు

ఐక్య ఉపాధ్యాయ ప్రచురణలు,

పాలపర్తివారి వీధి-విజయవాడ .2

కథలు - గేయాలు

గొడ్డలి-కర్ర

- స్వాతి

అది అందమైన లోయ, పచ్చిక బయళ్ళతో, పచ్చని చెట్లతో కనుల పండువుగా కలకలలాడుతూ, పక్షుల కిలకిలా రావాలతో పరవశింప చేస్తూ, దివి నుండి భువికి దిగివచ్చిన దేవలోకంలా వున్నది. పిల్లగాలులకు లయబద్ధంగా తలలూపుతున్న తరుశాఖలు, దేవకాంతలు దిగి వచ్చి నాట్యం చేస్తున్నారా అనిపించేలా భ్రమలు గొలుపుతున్నవి.

ఆ సంతోష తరంగాల మధ్య విషాద వీచికలు గోచరించాయి. మానవ పదఘట్టనలతో పైకిలేస్తున్న దుమ్ముతో, కాలయముల్లా కరముల గొడ్డల్లు పూని కదంతొక్కుతూ వస్తూన్న వాళ్ళను తిలకించిన చెట్లు గజగజవణకడం మొదలు పెట్టాయి. అది గమనించిన పక్షులు చెల్లాచెదరైపోయాయి. అచ్చట స్మశాన ప్రశాంతి నెలకొన్నది.

ఓ చిన్నచెట్టు, ఓ మహావృక్షాన్ని "దీనికి పరిష్కారమార్గం లేదా రోజు రోజు ఇలా మనుషులు వచ్చి మనలను నరుక్కుపోవడమేనా?" అని కన్నీరు పెట్టింది.

అందుకు ఆ మహావృక్షం...లేక మనం చేసేది ఏమి వున్నదమ్మా....వర్షాలు కురిపిస్తున్నాం, ప్రాణవాయువు యిస్తున్నాం. చివరికి తినేందుకు పండ్లుయిస్తున్నాం. అయినా మానవుడు కృతఘ్నుడై తన కాళ్ళను తనే నరుక్కుంటున్నాడు. చివరకు పర్యావరణ దెబ్బతినేలా చేసి, ఈ సృష్టినే విధ్వంసం చేస్తున్నాడు......

ఇంతకీ వాళ్ళనని లాభంలేదమ్మా మనవాళ్ళు వెళ్ళి వాళ్ళకు సాయపడకపోతే, మనకు ఈ వినాశం సంభవించేదికాదు గదా!

"అదేంది మావా ?"

"ఆళ్ల చేతులలో ఏమున్నది చూడు?"

"గొడ్డలి"

"ఆ గొడ్డలిలో ఏమున్నది గమనించు"

"కామగాఅమరిన కర్ర"

అది గమనించేవు కదా! మనలో వుండి ఒక కర్రవెళ్ళి ఆ గొడ్డలిలో కామగా దూరితేగదా వాల్లు మనలను నరకగలిగేది. అందుకు వ్యతిరేకంగా మనం నిలిస్తే ఈ వినాశనం వుండదు అని ఆ వృక్షం మూల్గింది..... ఇది పాత కథ .....

....

"కాన్వెంటుల కారణంగా మన పాఠశాలలకు ముప్పువాటిల్ల బోతున్నది. సరిగా చదువురాని, ఏ శిక్షణలేని, ఉపాధ్యాయులు గల వాటిలోకి మమ్మీ, డాడి మోజులో పడ్డ తల్లిదండ్రులు తమ పిల్లలను పంపి, బట్టీపట్టించే చదువులు మోయలేని పుస్తకాల భారంతో సర్వనాశం చేస్తున్నారు." అని రంగారావు ఏకధాటిగా ఉపన్యాసం చేస్తున్నాడు.

సభికుల నుండి లేచిన సత్యం ఆయనను అడ్డుకుని, " ఆ కాన్వెంటులు పెడుతున్నదెవరంట. నిన్న మొన్నటి దాకా మన స్కూళ్ళలో పనిచేసి అన్ని సౌకర్యాలు, పెన్షనుతో సహా పొందిన వారే కదా!"

"పోనీ మరొకరు పెట్టారనుకున్నా అందులో పనిచేస్తున్న వారెవరంట, మన కాలేజీలలో, స్కూళ్లలో పనిచేస్తూ, పార్టుటైంగాను, లేక శలవులు పెట్టి అందులో పనిచేస్తున్నవారు ఎవరంట?"

"వాళ్లంతా మనవాల్లు. మన బంగారం మంచిదైతే ఇతరులను ఎందుకనాలి? కాన్వెంటు లాంటి గొడ్డళ్లలో దూరిన కర్ర కామలు మనమే కదా?" అని ప్రశ్నించాడు.

సభికులలో కలకలం లేచింది. ఉపాధ్యాయులలో ఆవేశం కట్టలు తెగింది. అవును వాటిని నిరోధిద్దాం. మన వాళ్ళను అదుపులో పెడదాం. పాఠశాలను సక్రమంగా పనిచేయిద్దాం.

రంగారావు తిరిగి మాట్లాడుతూ, "నేటి నుండే అందుకు ఉద్యమిద్దాం. ప్రైవేటులు చెప్పేవాళ్ళను, కాన్వెంటులలో శలవులు పెట్టి పనిచేసే వారిని నిరోధిద్దాం. ప్రజలకు వాస్తవాలు చెపుదాం" అని ముగించాడు. అందరూ ఆలోచిస్తూ ఆచరించే దానికి తరలివెళ్ళారు.

వరకట్నంపు చావులు

- యస్.ఆర్. కవి.

స్త్రీ ప్లస్ పురుషుడు = సృష్టి!
స్త్రీ మైనస్ పురుషుడు = వ్యష్టి !!
వ్యష్టి - జీవనం - నష్టి...
సమిష్టి జీవనం పుష్టి !
స్త్రీ అన్న చిన్న చూపేల ?
స్త్రీ లేకున్న నీవని సున్న !
స్త్రీని పూజింప నక్కరలేదన్న !
స్త్రీని హింసించకున్న చాలన్న !!
శేషపాన్పుపై శ్రీమహావిష్ణు
పాదాలు పడుతోందా లక్ష్మి!
స్త్రీని బానిసను చేసిన దృశ్యమది...
అటువంటి దృశ్యాలు అదృశ్యం కావాలి.
రాజ్యం ఏలింది ఇందిరమ్మ
ఆ అమ్మ అమ్మలకు చేసిన మేలేంది?
అమ్మలకు అమ్మలే చేయని మేలు...
అయ్యలు చేయకుంటే చాలు కీడు !
కట్నం తేలేదని పెళ్లాన్ని కాల్చేస్తే
రోడ్డు కూడలిలో వాణ్ణి ఉరితీస్తే
వరకట్నపు చావులుండవు అవని
పురుషాహంకార దొరలు చేస్తారాపని?

మా మాష్టారు

- యస్. ఖాశిం వలి

మాకో, మాష్టారున్నారు
వారు బోధిస్తారు.
"మానవులంతా ఒకటే
అందరిలో ఒకే ప్రాణం,
అందరిదీ ఒకే రక్తం" -అని
కాని
వారు మాత్రం
పరుల తాకరు
పరుల చేతి గంగ ముట్టరు

దసరా మామూళ్లు

- జి. జానకి

కవిత వింటే కాఫీ
కథకు ఒక టిఫిన్
రెండూ వింటే భోజనం
కావాలని చేయకండి డిమాండు
అసలే ఇది దసరానెల
ఇది అసలే దసరానెల
అయితే మాకేం అని మీరన వద్దు
నిల్ జేబుల ప్రహసనాన్ని
ఖాళీ పర్సుల సాక్షిగా వివరిస్తా.

తెల్ల వారుతుందన్నా
వీధిలోకి రావాలన్నా
కొత్త ముఖం ఇంటి గుమ్మ మెక్కినా
దారిన బోయే దానయ్య "హలోసార్" అన్నా
భయం భయం ఒకటే భయం
అదే దసరా మామూళ్ళ భయం.

ఉపాధ్యాయ మిత్రమా !

- దేవరాయపల్లి నాగార్జునాచారి

ఉపాధ్యాయ మిత్రమా !
ఉద్యమాల ప్రాణమా!
అజ్ఞానపు తిమిరాన్ని
పారదోలు దీపమా !

"అ ఆ"లను దిద్దిస్తూ
అమ్మ ఆవు పలికిస్తూ
సుమతి నీతి బోధిస్తూ
గాంధి మాట వినిపిస్తూ

అలుపెరుగని కూలివై
సొలుపెరుగని మాలివై
పసి కందుల ఎదగుడిలో
ఒదిగి నీవు కూచుందువు.

ఆ మమతల కోవెలలో
ఆరిపోని దీపానివి.
ఆ వలపుల పందిరిలో
ఆడుకొనే బాల్యానివి.

అందుగలవు ఇందులేవు
అను సందేహం వద్దు నీకు
ఎందెందున జూచినా
అందందున నీవుందువు

ఎలక్షన్ల నీవు లేవ?
సెన్సస్‌లో నువ్ లేవా?
బర్రె గొర్రె బాతు కోళ్ల
లెక్కలు నువ్ తీలేదా?

ఎంత నీవు కష్టపడిన
ఎంత ప్రతిభ చూపించిన
అనధికారు లధికారులు
బధిరాంధులై పోతే

ఎచట నీకు గుర్తింపు?
ఏది నీకు రాణింపు ?
బదిలీలతో వేధింపు
నీ ప్రతిభకదే మదింపు

సమయం వచ్చింది గనుక
అనుకుందాం ఒక్క నిజం
ప్రతి చోట జరుగుతుందె
అలవాటుగ మారిందే !

ఉద్యోగం వచ్చేదాక
అది వస్తే చాలనడం
అది కాస్తా వచ్చేస్తే, మా
ఊళ్లో వెయ్ మనడం.

మనలోనె కానరాదు
నిస్వార్థపు నిండుదనం
పరస్పరం సహకారం
పరులపైన మమకారం.

అందుకనే ఒక నేస్తం
మనం నేర్పు నీతులన్ని
మనం ముందు పాటిద్దాం.
ఆపైనే బోధిద్దాం.

ఈ జాతికి నిండు దనం
తమ ప్రగతికి సోపానం
అయ్యోర్లన్న పచ్చి నిజం
గంట కొట్టి చాటుదాం.

ఇక్కడంతా క్షేమం

- గుర్రాల శ్రీరామ మూర్తి

ప్రజా జీవన సామరస్యతకు భద్రత
కల్గించడం ప్రభుత్వ కనీస బాధ్యత
పరిపాలన నడిపించే ప్రభుత్వం
కార్యకలాపాలు నిర్వహించే యంత్రాంగం
శాంతి భద్రల పరిరక్షణకు ప్రత్యేకించి
సిపాయిలు పోలీసులు తుపాకులు
చట్టాలు న్యాయస్థానాలు చెరసాలలు
ఎన్నున్నా దోపిడీలు, దౌర్జన్యాలు
గృహ దహనాలు, వరకట్న మరణాలు
హత్యలు అత్యాచారాలు వంటి
అనేక దారుణమైన కిరాతకాలు
విచ్చల విడిగా పెచ్చరిల్లుటకు
నేరగాళ్లు యథేచ్ఛగా సంచరించుటకు
కారణా లేమిటి? కారకులెవ్వరు?
    కనిపెట్టడం నాకెందుకన్నా
    అమాయకంగా ఊరుకున్నా
    ప్రమాదం వచ్చిపడుతుంది.
    చిక్కులు తెచ్చి పెడుతుంది.
అందుకని ఈ దేశం ఈ ప్రజలు
నాది నావారిదని
సాటి ప్రజల భద్రత కొరకు
పాటు పడడ మవసరమని
నిదానంగా ఆలోచించు
నివారించ ప్రయత్నించు.

విజ్ఞాన వీధి

'సూర్యగ్రహణాన్ని చూసే అపూర్వ అవకాశాన్ని జారవిడువకండి'

- టి.జి.సంజీవరావు, UTF Academic Cell

1995 అక్టోబర్ 24 మంగళవారం ఉదయం సూర్యగ్రహణం సంభవించబోతున్నది. ఇది ఆల్వార్ (రాజస్థాన్), అలహాబాద్ (ఉత్తర్‌ప్రదేశ్), రాంచీ (బీహార్), కలకత్తా (పశ్చిమబెంగాల్) మొదలైన 22మొదలు 28 ఉత్తర అక్షాంశ ప్రాంతాల్లో సంపూర్ణంగాను, భారతదేశంలో మిగిలిన ప్రాంతాల్లో పాక్షికంగాను కనబడుతుంది.

ఆనాడు ఉదయం 7గం॥28ని॥ల మొదలు 10గం॥9ని॥ల మధ్య యిది సంభవిస్తుంది. మనరాష్ట్రంలో విశాఖపట్టణంలో 81.1%, హైద్రాబాద్‌లో 73.9%, శ్రీహరికోటలో 65.6% మేరకు కొన్ని నిమిషాలపాటు సూర్యబింబం చంద్రబింబంచేత కప్పబడుతుంది. ఇలా ఆయాప్రాంతాల అక్షాంశరేఖాస్థితిని బట్టి ఆంధ్రప్రదేశ్ అంతటా, భారతదేశమంతటా తక్కువగానో, ఎక్కువగానో గ్రహణం కనబడుతుంది.

మామూలుగా గాని, గ్రహణసమయంలోగాని సూటిగా సూర్యబింబాన్ని చూడరాదు. సూర్యరశ్మిలో కొన్ని కిరణాలు మనకంటిలోని రెటీనా పొరను నాశనంచేసి అంధత్వం కలిగిస్తాయి. అయినా ప్రజలు ప్రకృతి సహజమైన యీ అరుదైన అద్భుతాన్ని తిలకించే అవకాశాన్ని జారవిడువరాదు. ఇంతకు పూర్వపు సూర్యగ్రహణం 1980 ఫిబ్రవరి 16న సంభవించింది.

సూర్యగ్రహణాన్ని చూసే పద్ధతులు : 1. అట్టముక్కకు సూదితో రంధ్రంచేసి, ఆ 'Pjnhole Camera' ద్వారా చీకటిగదిలోని గోడపై సూర్యగోళం యొక్క బింబాన్ని ఏర్పరచవచ్చు. అవసరమైతే రంధ్రాన్ని కొంచెం పెద్దది చేయవచ్చు.

2. అద్దంపై 1-2సెం॥మీ. వ్యాసంతో రంధ్రం గల నల్లకాగితాన్ని అంటించాలి. ఈ అద్దంతో సూర్యగోళం యొక్క ప్రతిబింబాన్ని చీకటిగదిలోని గోడపై పట్టి సూర్యగ్రహణం యొక్క వివిధ దశల్ని వీక్షించవచ్చు.

నల్లకళ్ళద్దాలతోగాని, మసిపూసిన లేక పొగబారిన గాజు పలక ద్వారాగాని సూర్యుణ్ణి చూస్తే, అది కూడా హానికరమే.

3. Solar Eclipse Activity Kit : National Council for Science and Technology Communication (NCSTC) వారు గ్రహణకాలంలో సూర్యుణ్ణి చూసేందుకు సురక్షితమైన పరికరాన్ని (Safe Spectacles) తయారు చేశారు. దీనితోబాటు సూర్యగ్రహణ వీక్షణాన్ని విజ్ఞానదాయకం, వినోదాత్మకం చేసే సాధనాన్ని, సమాచారాన్ని కలిపి 'Solar Eclipse Activity Kit 'ధర 25రు.లుగా నిర్ణయించారు. కావలసిన వారు తమ పూర్తి అడ్రస్‌తో 'Vigyan Prasar New Delhi' పేర ఢిల్లీలోని ఏ బ్యాంక్ మీదైనా Demand Draftతీసి "Accounts Officer, Vigyan Prasar, Technology Bhavan, New Delhi-110 016 కు పంపిస్తే Kit ను పొందగలరు. విద్యాసంస్థలు, విద్యార్థులు, ఔత్సాహికులు యీ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. రిజిస్టర్డ్ పోస్టులో తెప్పించుకోదలచినవారు 31రు.ల DD ని పంపాలి.

UTF కార్యకర్తలు దీని గురించి విస్తృతప్రచారం చేయవలసినదిగా కోరుతున్నాం.

Kit కోసం అభ్యర్థన పంపినవారు విజయవాడ UTF కార్యాలయానికి కూడ తెలుపగలరు.

మీకు తెలుసా ?

సేకరణ: జి.వేంకటరాములు,బిజ్వారము

1. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్‌లో భారత్ ఎప్పుడు సభ్యదేశంగా చేరింది?
2. "నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్"లో 8వ సభ్య రాష్ట్రంగా చేరిన రాష్ట్రం ఏది?
3. దేశంలో మొట్టమొదటి నేషనల్ యూత్ ఫెస్టివల్ ఎక్కడ జరిగింది?
4. జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ఛైర్మన్ ఎవరు ?
5. రసాయనాలు, ఎరువులుశాఖను నిర్వహించు క్యాబినెట్ మంత్రి ఎవరు ?
6. "రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్" ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు?
7. రైల్వే బోర్డు కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు ?
8. "14వ భారత అంటార్కిటికా బృందం" ఎవరి నాయకత్వంలో వెళ్లింది ?
9. దళితుల అభ్యున్నతి కోసం ఏకలవ్య సేనను ఏర్పాటు చేసినది ఎవరు?
10. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ టి.ఎన్.శేషన్ మార్చి 5వ తేదీన ఏ అవార్డు అందుకున్నారు?
11. వెయిట్ లిఫ్టింగ్‌లో 113 కిలోగ్రాముల బరువునెత్తి చైనా అమ్మాయి లాంగ్‌యూ యిలింగ్ రికార్డును బద్దలుకొట్టిన (క్లీన్ జర్క్‌లో) ఆంధ్ర అమ్మాయి ఎవరు?
12. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ నూతన వైస్‌ఛాన్సలర్ ఎవరు?
13. "చరాచర్ చిత్రదర్శకుడు" ఎవరు?
14. "26వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం" 1996లో ఎక్కడ నిర్వహిస్తారు?
15. "గుంటూరు శేషేంద్రశర్మ" రచించిన ఏ గ్రంథానికి 1994వ సంవత్సరపు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది?
16. "భారతరాజ్యాంగంలో" మత్తుపానీయాల నిషేధాన్ని తెలిపే ఆర్టికల్ ఏది?
17. " 31వ చెస్ ఒలింపియాడ్" విజేత ?
18. "మానవుని గుండె" రోజుకు సుమారు ఎన్నిసార్లు కొట్టుకుంటుంది?
19. "ఇసుకలో పెరిగే" మొక్కలను ఏమంటారు?
20. "రింగ్‌వర్మ్" వ్యాధి దేని వలన వస్తుంది?
21. "ఆసియా ఖండపు అతిపురాతన" వార్తాపత్రిక పేరేమిటి?
22. 100శాతం అక్షరాస్యతను సాధించిన తొలి కేంద్రపాలిత ప్రాంతమేది?
23. 1993 ఎర్త్ సమ్మిట్‌కు వేదిక ఏది?
24. మనదేశపు తలసరి ఆదాయం ఎంత?
25. పార్లమెంట్ ఏడాదికి ఎన్నిసార్లు సమావేశం కావాలి?
26. భారత ఎన్నికల కమీషన్‌ను ఏఆర్టికల్ ప్రకారం ఏర్పాటు చేశారు?
27. 85వ భారత రాజ్యాంగ సవరణ దేనికి సంబంధించినది?
28. "ప్రిజన్ డైరీ"ని ఎవరు వ్రాసినారు?
29. "దిలైఫ్ డివైన్ (The Life divine) రచన ఎవరిది?
30. రోజస్ ఇన్ డిశంబర్ (Roses in December) గ్రంథకర్త ఎవరు?

జవాబులు

(1) 1994 డిశంబర్ 30వ తారీఖున (2) సిక్కిం (3) భోపాల్ (4) మహమ్మద్ హిదయతుల్లాఖాన్ (5) రామ్‌లఖన్‌సింగ్ యాదవ్ (6) శ్రీ పెరంబదూర్ (7) ఎన్.ఎ. జెదీ(8) డాక్టర్ ఎస్.డి.శర్మ (9) పూలన్‌దేవి (10) రాష్ట్రభూషణ్ (11) మల్లేశ్వరీ (12) ఆర్.జి.తక్‌వాలే (13) బుద్ధదేవ్‌దాస్‌గుప్తా (14) న్యూఢిల్లీ (15) కాలరేఖ (16) ఆర్టికల్ 47 (17) రష్యా (18) లక్షసార్లు (19) సామ్మోఫైట్స్ (20) ఫంగస్ (21) బొంబాయి సమాచార్ (22) పాండిచ్చేరి (23) మాంచెస్టర్ (24) 2,222రూ॥లు (25) రెండుసార్లు (26) ఆర్టికల్ 324 (27) తమిళనాడు రిజర్వేషన్ చట్టం (28) జయప్రకాష్ నారాయణ్ (29) శ్రీ అరవింద (30) యం.సి.చాగ్లా

విద్యార్థి రంగం

విద్యార్థుల భద్రత భీమా పథకము

(STUDENTS SAFETY INSURANCE SCHEME)

పాఠశాల లేక కళాశాలలో చదువుకొను విద్యార్థినీ విద్యార్థుల భద్రత శ్రేయస్సు దృష్ట్యా "ది న్యూఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్" వారు ఒక ప్రత్యేకమైన భీమాపథకం "విద్యార్థుల భద్రత భీమా పథకము "(Students Safty Insurance Scheme) నామమాత్రపు ప్రీమియముతో ఏర్పాటు చేసినారు. ఈ పథకం క్రింద పాఠశాల/కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ప్రమాద భీమాసౌకర్యం ఈ క్రింద వివరించిన విధంగా లభిస్తుంది.

ఈ పథకం క్రింద భీమా చేయబడిన ఏ విద్యార్థి అయిన పాలసీ కాలములో ఏవిధమైన ప్రమాదమునకు గురిఅయి, అట్టి ప్రమాదం జరిగిన నాటి నుండి 1 సంవత్సరములోపు ఆ ప్రమాద కారణముచే మరణము లేక శాశ్వత అంగవైకల్యము సంభవించినచో ఈ క్రింది పేర్కొనబడిన విధముగా వారు గాని వారి తల్లిదండ్రులుగాని నష్టపరిహారము పొందవచ్చును.

1. మరణము లేక శాశ్వతముగా రెండు కాళ్లు లేక రెండు చేతులు లేక రెండు కళ్లు లేక ఒక కాలు మరియు ఒక కన్ను కోల్పోయినచో 10,000
2. విద్యార్థికి శాశ్వత అంగవైకల్యము కల్గినచో 10,000
3. ఒక కన్ను లేక ఒక కాలు లేక ఒక చెయ్యి శాశ్వతముగా కోల్పోయినచో 5,000
4. శాశ్వత పాక్షిక అంగవైకల్యం కల్గినచో భీమా చేయబడిన సొమ్ములో నిర్ణీతశాతం
5. ఏ విద్యార్థి అయిన ప్రమాదవశాత్తుగా గాయపడినచో తగిన ఆధారం చూపించి వైద్యఖర్చుల నిమిత్తం 500/- వరకు పొందే సౌకర్యం కలదు.

ఈ పథకం క్రింద చెల్లించబడే నష్టపరిహారం పరిమితులు పాఠశాల/కళాశాల యాజమాన్యం ఎన్నుకొనబడే పరిమితులను బట్టి ఈ క్రింది విధంగా వుండును.

	మొదటి రకం	రెండవ రకం
1. నష్టపరిహారము ఏ ఒక్క విద్యార్థికైనా	రూ.10,000	రూ.10,000
2. నష్టపరిహారము ఏ ఒక్క ప్రమాదంకైనా	రూ.5,00,000	రూ.5,00,000
3. నష్టపరిహారము ఏ ఒక్క సంవత్సరానికైనా	రూ.10,00,000	రూ.5,00,000
చెల్లించవలసిన సాలు ప్రీమియం (సర్వీసు టాక్స్‌తో కలుపుకొని)	రూ.6,300	రూ.3,150

విద్యార్థుల సంఖ్యని బట్టి తలసరి సాలు ప్రీమియంహెచ్చుతగ్గులుగా ఉండును.

ఉదా : 500మంది విద్యార్థులున్నచో తలసరి సాలు

ప్రీమియం			12.60	6.30
1000	"	"	6.30	3.15
2000	"	"	3.15	1.50

షరతులు : 1. పాఠశాల / కళాశాలలోని విద్యార్థులందరిని ఈ పథకము క్రింద భీమా చేయించవలెను.

2. కనీసం 500మంది విద్యార్థులు వుండవలెను.
3. ప్రీమియం ముందరే చెల్లించవలెను.
4. విద్యా సంవత్సరం మధ్యలో క్రొత్తగా విద్యార్థులు చేరినచో అట్టివారిని కూడా ఈ పథకం క్రింద ప్రతిఒక్కరికి ఒక్కరూపాయి చొప్పున చెల్లించి చేర్చుకోవచ్చును.

కనుక అన్ని పాఠశాల/కళాశాలల యాజమాన్యం వారు ఈ పథకంలోని ఉపయోగాలను గ్రహించి ఈ పథకం క్రింద వారి విద్యార్థినీ విద్యార్థులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించుకొనవచ్చును.

మరి ఏ ఇతర వివరములు కావలసినను లేక సందేహములున్నను శ్రీపి.అమర్‌నాథ్, బ్రాంచిమేనేజరు, ది న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ప్రకాశం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ -520 002 (ఫోన్ నెం.75131, 72530) వారిని సంప్రదించవచ్చును.

యు.టి.యఫ్. దినదిన ప్రవర్ధమానాన్ని కాంక్షిస్తూ

విజయదశమి శుభాకాంక్షలతో

The Achanta Mandal Teaching & Non-Teaching Co-operative Credit Society Ltd.,

No.427 F. ACHANTA -534 123 W.G.Dt.

M.V.R. Prasad — PRESIDENT
K. Sampada Rao — SECRETARY

మద్యపాన నిషేధం

మత్తుపానీయాలు - అపోహలు -నిజాలు

- జి. రాజేశ్వరరావు, నందిగామ

భారతదేశ స్వాతంత్ర్యానంతరం రెండవసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "సంపూర్ణ మద్యనిషేధానికి" చట్టబద్ధత కల్పించి, ఆచరణలో ఉంచిన స్వర్ణయుగ శుభ సందర్భమున అసలు మత్తుపానీయాల రసాయనిక చర్యలు, మానసిక చర్యలు, జీర్ణచర్యలు, సామాజిక, ఆర్థిక పరిణామాలు, మదింపుగావించుకొని వాస్తవాలోకనముగావించవలసిన తరుణం ఆసన్నమైంది.

అన్ని రకాలయిన మత్తు పానీయాల యందు కల ఏకైక కర్బనిక రసాయన పదార్థము ఇథైల్ ఆల్కహాల్. దీని ఎంపిరికల్ ఫార్మలా

$$CH_3 CH_2OH$$

అన్ని రకాల మత్తుపానీయాలలో ఎంతశాతము ఆల్కహాల్ కలదని చూపు పట్టిక ఈ దిగువ రూపొందించబడినది.

వ.నెం.	మత్తుపానీయము పేరు	ముడిపదార్థము	ఆల్కహాల్ శాతము
1.	బీరు	సిరల్స్	4 - 8
2.	వైన్	ద్రాక్షారసం	10 - 22
3.	చంపజ్న	ద్రాక్షారసం	12 - 13
4.	సైడర్	ఆపిల్‌రసం	8 - 12
5.	విస్కీ	సిరల్స్	51 - 59
6.	బ్రాందీ	వైన్	43 - 57
7.	రమ్ము	మొలాసిస్	51 - 59
8.	జిన్	సిరల్స్	51 - 69
9.	రెక్టిఫైడ్ స్పిరిట్	సిరల్స్	95

మత్తుపానీయాలు ఆహారము జీర్ణమగుటకు తోడ్పడునని అభిప్రాయము సరియైనదికాదు. సశాస్త్రీయముకాదు. ఆల్కహాలు నేరుగా జీర్ణాశయగోడలద్వారా, చిన్నప్రేగుల గోడల ద్వారా రక్తములో కలియును. అందువలన తరువాత కాని ముందుగాని తీసుకున్న ఆహారమును రక్తములో కలువనివ్వదు. ప్రతిబంధకమగును. 1.గ్రాముఆల్కహాల్ 7000కాలరీల శక్తిని కల్గియుండును. సాధారణ మానవుడు 1.గంటకు 10గ్రాముల ఆల్కహాలును శోషణ చేయగల్గుతాడు. 120మి.లీ.విస్కీ 51%-59%. 5 నుండి 6 గంటలలో శోషణ చేయబడునని శాస్త్రవేత్తల అంచనా కనుక జీర్ణక్రియకు అవరోధము కల్పించునని గ్రహించవలయును.

సారాయము వలన ఆల్కహాలు వలన లాలాజలము, జఠరరసాలు అధికముగా ఉత్పత్తి అగునని అపోహ కలదు. సాంద్రత పెచ్చు కనుక కొన్ని సమయాలలో క్రానిక్ పాన్‌క్రియాటిస్ మరియు హెపటైటిస్ అను రుగ్మతలు వచ్చు అవకాశము కలదు. ఆకలి మందగించుట,మలబద్ధకము, ఇంక ఎక్కువైన పెప్టిక్ అల్సర్స్ మరియు కాన్సర్స్ వచ్చు అవకాశములు కలవు.

సాధారణముగా మత్తుపానీయాలు నరాలు బలముగా చురుకుగా పనిచేయుటకు ఉపకరించునన్న అభిప్రాయము సశాస్త్రీయము కాదు. నిజానికి ఆల్కహాలు వలన నెర్వస్‌డిప్రెషన్ వచ్చును. నరాల పట్టుసడలును, చివరికి ఊపిరి సల్పక ప్రాణాంతకమగును. మెదడు నందుకల పైఖరుల మార్పునిచ్చు ఫాకల్టిలు సప్రస్ చేయబడి విచక్షణ కోల్పోయి, లేని ధైర్యము తెచ్చుకొనుట బిగ్గరగా మాట్లాడగల్గుట. అసభ్య పద ప్రయోగము చేయుట వంటి చర్యల వలన, మానసిక ఉత్తేజము పొందినట్లు భావించబడుచున్నదేకాని, నిజానికి మాటలు, చర్యలను అదుపు చేయగల్గు పెద్ద, చిన్న మెదడు నందలి ఫ్యాకల్టిలను చెడగొట్టుట, నిరోధించుట వలన "ఉత్తేజము"ను భావన పొందుటకు అవకాశము కలుగుతుంది.

ఆల్కహాలు తీసుకొనిన శీతాకాలమునందు వేడిగా ఉండునని. వేసవికాలమునందు బీరు తీసుకొనిన చల్లగా ఉండునని నమ్మకము సశాస్త్రీయము కాదు. శరీరమునందు కల గుప్తోష్ణము కోల్పోవుట వలన ఆల్కహాలు త్రాగుట వలన తాత్కాలికముగా చెమటపోయిట, గాస్ట్రిక్ బ్లడ్‌ఫ్లో పెరుగుదల సంభవించును. శీతల దేశాల ప్రజలు వాడుట వలన మన అభిప్రాయమునకు అవకాశము కల్గినది. నిజానికి శరీర ఉష్ణోగ్రత కోల్పోయి ప్రమాదస్థాయికి ఆరోగ్యము చేరుట జరుగును. ఉన్ని దుస్తులధారణ వలన మాత్రమే శీతోష్ణస్థితి నిరోధించబడి శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధమగును 98.4 డిగ్రీ ఫారన్‌హీట్.

సెక్సుపరమైన వాంఛలు, స్పందన, పరిపుష్టి అభివృద్ధి చెందుటకు మత్తుపదార్థాలు దోహదపడగలవను అభిప్రాయము కూడా సశాస్త్రీయము కాదు. మత్తుపదార్థాల వలన ఇథనాల్ స్త్రీ, పురుషులలో ఉత్పత్తి తగ్గిపోయి వధ్యత్వము, నపుంసకత్వమునకు గురియగుట సంభవించును. స్త్రీలలో గైనకోమాస్టియా ఏర్పడును.

పత్రిక జీవిత చందాదారులకు విజ్ఞప్తి

ఐక్య ఉపాధ్యాయపత్రిక స్థాపించినప్పుడు జీవిత చందాలకు పిలుపు యిచ్చాము. ఇచ్చినదే తడవుగా ఉద్యమం పట్ల అభిమానంతో, కార్యకర్తల పట్ల నమ్మకంతో, ఎవరికిలేని పద్ధతులతో 6వేల మంది వరకు జీవితచందాదారులుగా చేరారు.

మొదట్లో రు.116/-, తర్వాత రు.130/-, రు.150/-, రు.200/-, రు.250/-వారు చెల్లించారు. తర్వాత కార్యకర్తల కోరికపై మరొక వేయిచందాలురు.300/-లు చెల్లించిచేరారు. మనం ఫిక్సెడ్ డిపాజిట్‌లోవేసి ఆ డబ్బుతో పత్రిక నిర్వహించాలని భావించాము. అయితే ఆచరణలో అది అసాధ్యమని తేలింది.

పత్రిక బాపతు వచ్చే వడ్డీ రు.1.50లోపు ఉంటే పత్రిక ప్రింటు అయ్యేటప్పటికి రు.3.00లు దాటుతూ వుంది. ఆ నష్టాన్ని పూడ్చే దానికి వివిధ ప్రయత్నాలు చేసి సాధ్యంకాక ఫిక్సెడ్ డిపాజిట్ డబ్బే ఖర్చుచేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

మనం ఉద్యోగంలో చేరినప్పుడున్న జీతాలు, ఆ సర్వీసు కండిషన్లతో ఈ వేళలేము. ఉద్యమ పోరాటాలు మన జీవితాలలో చాలా మార్పులు తెచ్చాయి. అందుకు పత్రిక కూడా తన శక్తి కొలది సహకరించింది. అట్టి పత్రిక నష్టాలతో వుంటే ఆదుకొనడం మనందరి కర్తవ్యంగా జీవిత చందాదారులకు పిలుపుయిచ్చాము.

జీవిత చందాల రేటు రు.250/- వున్నప్పుడు పిలుపు యిచ్చాము. నెం.1 నుండి 2206 వరకు రు.116/-చొ॥న, 2207 నుండి 3324 వరకు రు.130/-చొ॥న, 3325 నుండి 5246 వరకు రు.150/-చొ॥న, 5247 నుండి 6000వరకు 200/-చొ॥న చెల్లించారు. వారు వరుసగా రు.134/-, రు.120/-, రు.100/-, రు.50/-చొ॥న తిరిగి చెల్లించవలసినదిగా విజ్ఞప్తి చేశాము.

ఇప్పటి వరకు 700 దాటి చెల్లించారు. ఈ డిశంబరు వరకు చూసి, కొఱవ చెల్లించని జీవిత చందాకట్టి 20సం॥రంలు పూర్తిఅయిన వారి పత్రికలు జనవరి నుండి నిలుపుదల చేయాలని అనుకొంటున్నాము.

ఈ 20సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా పత్రికను రెగ్యులరుగా పంపుచున్న మా కృషిని, గమనిస్తారని, పత్రిక సక్రమ నిర్వహణకు, ఉద్యమపురోభివృద్ధికి చేయూతనిస్తారని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇట్లు
యు.టి.యఫ్.

జీవిత చందా కొలువ పంపినవారు

735.	3628.	ఎస్.రామిరెడ్డి	ఎస్.ఇల్లిందలపర్రు	ప.గో.
736.	824.	సిహెచ్.బాబూరావు	పర్చూరు	ప్రకాశం
737.	5260.	ఎల్.విజయపార్థసారథి	హైదరాబాదు	
738.	2388.	సిహెచ్.కె.వి.ప్రసాద్	తణుకు	ప.గో.
739.	556.	పి.వీరాస్వామి	తాడేపల్లిగూడెం	ప.గో.
740.	5874.	ఎం.వెంకటరెడ్డి	తాళ్ళూరు	ప్రకాశం
741.	4833.	ఎన్.శ్రీనివాసాచారి	కె.నగర్	కె.నగర్
742.	5902.	జి.సాంబశివరావు	మిర్యాలగూడ	నల్గొండ
743.	4374.	ఆర్.వి.నారాయణ		ప్రకాశం
744.	5602.	బి.పురుషోత్తం		ప్రకాశం
745.	5650.	వి.వెంకటరాయుడు		ప్రకాశం
746.	4594.	జడ్.జి.సుందరరావు	మంగలూరు	కృష్ణా
747.	1281	జి. రత్న కరుణమ్మ	కాకినాడ	తూ.గో.
748.	2260.	ఎస్.కె.అబ్దుల్లా	గురజాల	గుంటూరు
749.	1870.	కె.మస్తానయ్య	తిక్కవరం	నెల్లూరు
750.	17.	ఎస్.సత్యనారాయణ	చిట్టూర్పు	కృష్ణా
751.	1973.	జి.అబ్బుతరావు	గుడివాడ	కృష్ణా
752.	1945.	వి.బాలసుబ్రమణ్యం	నెల్లూరు	నెల్లూరు
753.	2910.	హెచ్.శ్రీనివాసులు	చిలమనూరు	నెల్లూరు
754.	1376.	పి.జగన్‌మోహనలక్ష్మణమూర్తి	సారంగపూర్	నిజామాబాద్
755.	3754.	కె.దేవేంద్రగుప్త		అనంతపూర్
756.	2280.	సిహెచ్.బి.ఆదిలక్ష్మి	కోడూరు	కృష్ణా
757.	1328.	ఎ.రాఘవేంద్రరావు	వెల్లిపాలెం	కృష్ణా
758.	5135.	ఆర్.శీతారామాంజనేయులు	పిడతమామిడి	తూ.గో
759.	5393.	డి.ఆర్.రాజేశ్వరి	పెనుగంచిప్రోలు	కృష్ణా
760.	829.	ఎ.ఎస్.రాజాస్వామి	పెదమిరన	ప.గో.
761.	615.	డి.పెద్దారావు	బొర్రంపాలెం	ప.గో.
761.	757.	డి.ఎస్.ఎస్.నారాయణరావు	పాల్వంచ	ఖమ్మం
762.	334.	ఎస్.గోపాలరావు	పాతర్లపాడు	ఖమ్మం
763.	2978.	ఎం.కె.విశ్వనాథరావు	జంగారెడ్డిగూడెం	ప.గో
764.	216.	పి.కృష్ణమూర్తి	మొగల్తూరు	ప.గో
765.	2742.	ఎస్.ప్రకాశరావు	విశ్వనాథపురం	ఖమ్మం
766.	4491.	హరిశంకరశర్మ	చింతూరు	ఖమ్మం
767.	4874.	సిహెచ్.రామారావు	ఖమ్మం	ఖమ్మం
768.	2014.	కె.కృష్ణయ్య	ఖమ్మం	ఖమ్మం
769.	1315.	ఎం.సుందరయ్య	వరంగల్లు	వరంగల్లు
770.	1027.	కె.శ్రీనివాసు	ఖమ్మం	ఖమ్మం
771.	2209.	బి.జానకిరామయ్య	మతుకుమల్లి	గుంటూరు
772.	2821.	జె.ఆర్.ఎల్.విశ్వనాథశర్మ	గుట్టం	ప.గో
773.	134.	ఎన్.రామకృష్ణంరాజు	సఖినేటిపల్లి	తూ.గో
774.	886.	కె.గోపయ్య	సఖినేటిపల్లి	తూ.గో
775.	3355.	పి.వి.జి.కె.ఆచార్యులు	సఖినేటిపల్లి	తూ.గో
776.	3105.	జి.ప్రభుదాసు	సఖినేటిపల్లి	తూ.గో
777.	279.	ఆర్.రామరాజు	సఖినేటిపల్లి	తూ.గో
778.	1960.	జి.బాలశౌరి	వినుకొండ	గుంటూరు
779.	3576.	వి.వెంకట రామారావు	ఖమ్మం	ఖమ్మం
780.	5982.	ఎ.కృష్ణసుందరరావు	గొల్లపల్లి	కృష్ణా
781.	2516.	డి.జగత్‌రెడ్డి	ఎం.నగర్	యం.నగర్
782.	2580.	సిహెచ్.హనుమంతరావు	కుర్నవల్లి	ఖమ్మం

ఆలోచించండి

- పి. సంజీవయ్య, వీణవంక

I. చెప్పండి చూద్దాం :

1. ఆస్తులు, అంతస్థులు ఉన్నంత మాత్రాన రానిది, లేనంత మాత్రాన పోనిదేమిటి?
2. నోరు ఎప్పుడు పేలుతుంది?
3. ఫొటో సమాచారదర్శిని కేంద్రాలుగా పనిచేసే వేమిటి?
4. నాలుగు కాళ్లు, రెండు చేతులు గలది కదలలేదు. మెదల లేదు కాని వచ్చిపోయే వారికి మర్యాద చేస్తుంది. ఇదేమిటి?
5. ఏ చదువు లేకున్నను పట్టాలు సంపాదించుకొన్న దేమిటి?

II. భాషతో భేటీ :

1. లాటరీ టిక్కెట్టు కొంటే భారీ వాహనం వస్తుంది.
2. "ఈ లోకము"లో పక్షి రెక్క లభిస్తుందా?
3. అబల తరంగమువలె ఉంటుంది.
4. కలహము పెట్టుకుంటే స్వప్నము తప్పదు.
5. ఆంగ్ల చిరునామాలో దుస్తులున్నవి.
6. ఇంగ్లీషు కార్యాలయములో మంచుకురుస్తుంది.
7. ఆంగ్ల గడియారానికి తాళం వేసియున్నది.
8. ఇంగ్లీషు పిల్లిని సవరిస్తే నటన చేస్తుంది.
9. ఆంగ్ల రక్షక భటుడు మంచుతో కలిసియున్నాడు.
10. ఇంగ్లీషు గాడిద పచ్చగడ్డితోనే కలిసి ఉంటుంది.

III. గణితములో గమ్మత్తు : (8తో వింత గుణకారము)

$$1 \times 8 + 1 = 9$$
$$12 \times 8 + 2 = 98$$
$$123 \times 8 + 3 = 987$$
$$1234 \times 8 + 4 = 9876$$
$$12345 \times 8 + 5 = 98765$$
$$123456 \times 8 + 6 = 987654$$
$$1234567 \times 8 + 7 = 9876543$$
$$12345678 \times 8 + 8 = 98765432$$
$$123456789 \times 8 + 9 = 987654321$$

జవాబులు

I. చెప్పండి చూద్దాం : 1) తృప్తి, 2) ఒళ్లు మండినపుడు, 3) నేత్రాలు, 4) కుర్చీ, 5) రైలు పట్టా.

II. భాషతో భేటీ : 1) లారీ, 2) ఈక, 3) అల, 4) కల, 5)Address, 6) Office, 7) Clock, 8) Cat - act, 9) Policeman, 10) Grass

ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : కె.జోజయ్య, సహాధ్యక్షుడు, యు.టి.యఫ్.

శ్రీ యన్.యస్.బోస్, కొల్లూరు, గుంటూరుజిల్లా.

ప్రశ్న: ఉపాధ్యాయులు యల్.టి.సి. వాడుకొనుటకు ఎప్పటివరకు గడువు వున్నది?

జవాబు: 1995-96క్యాలెండరు సంవత్సరములలో స్వస్థలమునకుగాని, రాష్ట్రంలోని ఏదేని ఒక ప్రదేశమునకు గాని వెళ్ళివచ్చుటకు యల్.టి.సి.ని వాడుకొనవచ్చును. ఇతర వివరములకై 1995 యు.టి.యఫ్. డైరీలోని 44వ పేజీని చూడండి.

శ్రీ ఎ.పోశెట్టి, నిజామాబాద్

ప్రశ్న : యల్.టి.సి. సౌకర్యం మున్సిపల్ ఉపాధ్యాయులకు వర్తిస్తుందా?

జవాబు: వర్తిస్తుంది. జి.ఓ. 37, తేది 5.2.74నందు "... shall mutatis mutandis apply to all the employees including teaching staff of the Municipal Councils" అని యున్న అంశమును పరిశీలించండి.

శ్రీ యం.ఆనందరావు, నున్న, కృష్ణాజిల్లా

ప్రశ్న : యల్.టి.సి. క్లైయిములు చెల్లించుటకు ప్రభుత్వము నుండి ప్రత్యేక కేటాయింపులు అవసరమా?

జవాబు: అవసరంలేదు. జీతాల బడ్జెట్ నిధుల నుండే యల్.టి.సి. క్లైయిములు చెల్లించబడతాయి. అందుకై ప్రత్యేక నిధుల కేటాయింపు వుండదు.

శ్రీ సి.ప్రభాకరరావు, కైకలూరు, కృష్ణాజిల్లా.

ప్రశ్న : ప్రతి ఉపాధ్యాయుడు కంపల్సరీగా పోస్టాఫీసు ఆర్.డి.లో కనీసం రు.100/-లు చెల్లించాలని కొందరు యం.డి.ఓ.లు ఒత్తిడి చేస్తున్నారు? ఆర్.డి.ని కంపల్సరీగా చెల్లించవలసి వున్నదా?

జవాబు: పొదుపు పథకాలను ప్రోత్సహించు కార్యక్రమంలో భాగంగా అధికారులకు కోటాలు యివ్వబడుతున్నాయి. వారు తమకివ్వబడిన కోటాలను పూర్తిచేయడానికి ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఉత్సాహపరచి ఆర్.డి.లను కట్టించడానికి ప్రయత్నించవచ్చు తప్ప బలవంతం చేయడం సమంజసంకాదు. పొదుపు పథకాలలో చేరడం ఐచ్ఛికమేగాని తప్పని సరియైనది గాదు. యు.టి.యఫ్. స్థానికశాఖ ద్వారా అధికారులకు ప్రాతినిధ్యం చేయండి.

శ్రీ ఎం. కాశీఈశ్వరరావు, కె.యస్.పల్లె, ప్రకాశంజిల్లా

ప్రశ్న : 1993 స్కేళ్ళకు నా యింక్రిమెంటు తేదీకి ఆప్షన్ యిచ్చుకొనగా వేతన నిర్ణయం చేశారు. జి.ఓ.317 తేది 19.9.94 ప్రకారం సబ్సిక్వెంట్ యింక్రిమెంటు తేదీకి ఆప్షన్ యిచ్చుకొనుట నాకు లాభకరము గనుక ఆ మేరకు 26.12.94న తిరిగి ఆప్షన్ ఫారములను జిల్లా పరిషత్‌లో యిచ్చాను. జిల్లా పరిషత్‌వారు అభ్యంతరం తెలియజేశారు. నేను రెండవసారి ఆప్షన్ యిచ్చుకొనే అవకాశం వున్నదా ? లేదా?

జవాబు: అవకాశం వున్నది. 1993 వేతన స్కేళ్ళ నిబంధనలలో రూలు - 5(8) (అధ్యాపక దర్శిని-11, పేజి-9) ననుసరించి రివైజ్డ్ ఆప్షన్ యిచ్చుకొనవచ్చును. మొదటి ఆప్షన్ యిచ్చుకొను నాటి పరిస్థితులలో ఏదైనా మార్పు సంభవించినపుడు రివైజ్డ్ ఆప్షన్ యిచ్చుకొనవచ్చునని అందు స్పష్టముగా పేర్కొనబడియున్నది. దాని ప్రకారం జి.ఓ.317 విడుదలైన పిదప అందు క్రొత్తగా యివ్వబడిన సౌకర్యముననుసరించి మీరు రివైజ్డ్ ఆప్షన్‌ను యిచ్చుకొనవచ్చును. జిల్లాశాఖ సహకారంతో జిల్లా పరిషత్ అధికారులకు ప్రాతినిధ్యం చేయండి.

శ్రీమతి వి.వి.వేదవల్లమ్మ, ముండూరు, ప॥గో॥

ప్రశ్న : నేను సె.గ్రే. ఉపాధ్యాయునిగా 22సం॥ల సర్వీసు పూర్తిచేసినందున 22సం॥ల స్కేలుగా 1550-3050 స్కేలు యిచ్చారు. కాని 93 పి.ఆర్.సి. స్కేళ్ళలో కరస్పాండింగ్ స్కేలుగా 2930-5960 నమోదు చేశారు. అట్లే 1.10.94న బి.యిడి.గా ప్రమోషన్ యిచ్చి, వేతన నిర్ణయంలో 2525-5390 స్కేలును నమోదు చేశారు. నా వేతన నిర్ణయంలో పై స్కేళ్ళను నమోదు చేయుట సక్రమమేనా?

జవాబు: సక్రమముగాదు. 22సం॥ల స్కేలు అయిన 1550-3050స్కేలుకు 1993 స్కేళ్ళలో కరస్పాండింగ్ స్కేలుగా 3110-6380ను నమోదు చేయాలి. అట్లే బి.యిడి.గా పదోన్నతి పొందిన తదుపరి కూడా అదే స్కేలులో వేతన నిర్ణయం చేయాలి. 86స్కేళ్ళలో 10/15/22సం॥ల స్కేళ్ళను అనుమతిస్తూ యిచ్చిన జి.ఓ.347 (అధ్యాపక దర్శిని-10, పేజి-142) నందు 22సం॥ల స్కేలు తీసుకొంటూ ప్రమోషన్ పొందిన వారికి అదే స్కేలు కొనసాగుతుందని స్పష్టముగా పేర్కొనబడినది. పరిశీలించండి.

శ్రీ ఎ.మల్లిఖార్జునరావు, మంగళగిరి, గుంటూరుజిల్లా.

ప్రశ్న : జి.ఓ.330 నిబంధన కారణంగా కొందరు గ్రేడు-II పండితులు 10.8.83 నుండి అప్‌గ్రేడేషన్ పొందలేకపోయారు. అట్టివారిలో తదుపరి గ్రేడు-I అర్హతలను సంపాదించిన వారికి కూడా అప్‌గ్రేడ్ సౌకర్యం కల్పించుటకు ప్రయత్నం చేస్తున్నారా? లేక మేము కోర్టుకు వెళ్ళవీలున్నదా?

జవాబు: గ్రేడు -II పండితులకుగాని, సెకండరీ గ్రేడు పోస్టులలో పనిచేస్తున్న బి.యిడి.లకుగాని యికపై అప్‌గ్రేడేషన్ సౌకర్యం పొందే అవకాశం లేదు. సమస్య స్వభావం తెలుసుకోనందున ప్రయత్నిస్తే అప్‌గ్రేడేషన్ సౌకర్యం పొందే అవకాశం యింకనూ వున్నదని అభిప్రాయ పడేవారు చాలామంది వున్నారు. అర్హతలుండీ దీర్ఘకాలము ప్రమోషన్ పొందలేని వారికి అప్‌గ్రేడేషన్ ద్వారా ప్రమోషన్ స్కేలు యివ్వబడినది. ప్రమోషన్ అర్హతలుండీ నిర్ణీత కాలములో ప్రమోషన్ పొందలేని వారికి అప్‌గ్రేడేషన్ స్థానములో ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీము ద్వారా ప్రమోషన్ స్కేళ్ళను

పొందే అవకాశం కల్పించబడినది. అందుచే యికపై అప్‌గ్రేడేషన్ సౌకర్యం కల్పించే సమస్యే వుత్పన్నంకాదని ప్రభుత్వం స్పష్టం చేసినది.

శ్రీ జి.కె.సత్యనారాయణ, పుట్టపర్తి, అనంతపురం జిల్లా

ప్రశ్న : జి.ఓ.330 ప్రకారం గ్రేడు-I స్కేలు పొందుచున్న తెలుగుపండిట్ ఎం.ఎ. అర్హత సంపాదిస్తే అదనపు యింక్రిమెంట్లు పొందుటకు అవకావం వున్నదా ?

జవాబు: ఉన్నది. అదనపు యింక్రిమెంట్లను అనుమతిస్తున్న జి.ఓ.40 మరియు జి.ఓ.135 (అధ్యాపకదర్శిని -11)లను అనుసరించి గ్రేడు -I పండిట్స్ ఎం.ఎ. అర్హత సంపాదిస్తే ఒక అదనపు యింక్రిమెంటు పొందుటకు అర్హులు. అప్‌గ్రేడెడ్ పండిట్స్‌ను గ్రేడు -II లేక గ్రేడు-I గా పరిగణించే విషయమై త్వరలో స్పష్టమైన ఉత్తర్వులు రానున్నాయి.

శ్రీ ఎ.గోపాలకృష్ణమూర్తి, సఖినేటిపల్లి, తూ॥గో॥

ప్రశ్న : యం.ఎ., బి.పిడి. అర్హతలతో పి.యి.టి.గా పనిచేస్తున్న నాకు యం.ఎ. అర్హతకు అదనపు యింక్రిమెంటు మంజూరు చేయబడినది. కాని దానిపై ఆడిట్‌వారు అభ్యంతరం తెలియ జేశారు. ఆడిట్‌వారి అభ్యంతరం సరియైనదేనా?

జవాబు: ఆడిట్ వారి అభ్యంతరం సరియైనదికాదు. జి.ఓ.40లేక జి.ఓ. 135ల యొక్క అనుబంధములలో (అధ్యాపకదర్శిని-11) యిచ్చిన వివరముల మేరకు వ్యాయామోపాధ్యాయులకు గ్రాడ్యు యేషన్‌కు ఒక యింక్రిమెంటు, పోస్టుగ్రాడ్యుయేషన్‌కు రెండు అదనపు యింక్రిమెంట్లు మంజూరు చేయవలసి వున్నది.

శ్రీ సి హెచ్.కనకయ్య, చేబ్రోలు, గుంటూరుజిల్లా.

ప్రశ్న : రాష్ట్రప్రభుత్వ ఉద్యోగి నియామకమునకు గరిష్ట వయోపరిమితి ఎంత? ఉపాధ్యాయ నియామకాలకు యీ పరిమితి వర్తిస్తుందా?

జవాబు: ఉద్యోగి నియామకానికి గరిష్ట వయోపరిమితి 36సం॥లు. ఉపాధ్యాయులకు కూడా అదే నియమము వర్తిస్తుంది. ఈ విషయమై పాఠశాల విద్యాసంచాలకులు ఆర్.సి.నెం.883/సి2/92 తేది.18.5.92 (ఐక్య ఉపాధ్యాయ-జూన్ 92) ద్వారా యిచ్చిన వివరణను పరిశీలించండి.

శ్రీమతి సి హెచ్. చంద్రకళ, ఖమ్మం.

ప్రశ్న : ఒక ఉద్యోగిని అర్ధజీతపు సెలవుపై నుండగా ప్రసవించుట జరిగినది. ఆమెకు అర్ధజీతపు సెలవుతో కలిపి ప్రసూతి సెలవును మంజూరు చేస్తారా?

జవాబు: ప్రసూతి సెలవుకు ముందు/వెనుక అర్హతగల యితర సెలవును కలిపి వాడుకొనవచ్చును. పాఠశాల విద్యా సంచాలకుల వారి ఆర్.సి.నెం.1549/డి1/68, తేది :1.3.68(అధ్యాపక దర్శిని-2, పేజ-190) నందలి "Meternity Leave may be combined with leave of any kind" అని వున్న అంశమునుపరిశీలించండి.

శ్రీమతి సి హెచ్.చంద్రకళ, ఖమ్మం.

ప్రశ్న : ఇతర రాష్ట్రంలో ప్రసవించిన ఉద్యోగినికి అక్కడి డాక్టరు యిచ్చిన సర్టిఫికెట్ మన రాష్ట్రంలో చెల్లుబాటు కాదా? మనరాష్ట్రంలోని డాక్టరు నుండి సర్టిఫికెట్ తేవాలని అధికారులు కోరడం సమంజసమేనా?

జవాబు: సమంజసము కాదు. ఎక్కడ ప్రసవించారో అక్కడి డాక్టరు నుండి సర్టిఫికెట్ తేవడం సబబు. ఇతర రాష్ట్రంలో ప్రసవించినా మనరాష్ట్రంలోని డాక్టరు నుండి సర్టిఫికెట్ తేవాలనే ఉత్తర్వులేమి లేవు.

శ్రీ కె.యన్.చంద్రుడు, పమిడి, అనంతపురంజిల్లా.

ప్రశ్న : నేను 1973 సెప్టెంబరు నుండి డిశంబరు 75వరకు అర్థమిలియన్ పథకము క్రింద స్టైఫెండరీ బి.యిడి.గా పనిచేశాను. ఆ కాలము సర్వీసు క్రింద పరిగణించబడుతుందా?

జవాబు: అర్థమిలియను పథకము క్రింద నియమించబడిన ఉపాధ్యాయులు నిర్ణీత వేతనంపై పనిచేసిన కాలమును పెన్షన్‌కు, ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీము స్కేళ్ళను మంజూరు చేయుటకు పరిగణించాలని ప్రభుత్వానికి ప్రాతినిధ్యము చేసియున్నాము. త్వరలో ప్రభుత్వానికి, గుర్తింపు పొందిన సంఘాలకు మధ్య జరుగనున్న సమావేశంలో యీ విషయమముపై చర్చ జరుగుతుంది. అప్పుడుగాని ప్రభుత్వవైఖరి స్పష్టంగాదు.

శ్రీ కె.వి.ప్రసాదరావు, నూజివీడు, కృష్ణాజిల్లా.

ప్రశ్న : నేను 29 1/2 సం॥లు సర్వీసుచేసి వాలంటరీ రిటైర్మెంటు 94 జూలైలో తీసుకొన్నాను. నేను అర్థజీతపు సెలవును ఏన్‌క్యాష్ చేసుకొను అవకాశం వున్నదా?

జవాబు: అవకాశమున్నది. వాలంటరీ రిటైర్మెంటు తీసుకొన్న వారికి సూపరాన్యుయేషన్ (58సం॥) రిటైర్మెంటు తేదీకి, వాలంటరీ రిటైర్మెంటు తేదీకి మధ్యగల కాలమునకు పరిమితమై సంపాదిత సెలవునకు, అర్థజీతపు సెలవునకు నగదు చెల్లిస్తారు. మరికొంత వివరణకై గతనెల ఐక్య ఉపాధ్యాయ సంచికలో ఆ విషయమై ప్రచురించిన వ్యాసమును పరిశీలించండి.

ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు 30సం॥లకు పైగా సర్వీసుచేసి 27.7.95న మరణించారు. వారు గతంలో 164రోజులు మాత్రమే అర్థజీతపు సెలవును వాడుకొనియున్నారు. మిగిలియున్న అర్థజీతపు సెలవును వారి వారసులు ఎన్‌క్యాష్‌మెంట్ చేసుకొను అవకాశం వున్నదా?

జవాబు: జి.ఓ. 342 ఆర్థిక తేది : 30.9.94 (ఐక్య ఉపాధ్యాయ-నవంబర్ 94) నందు సదరు ఉత్తర్వులు వర్తించనట్టి వారి జాబితాలో సర్వీసులో మరణించిన వారి ప్రస్తావనలేదు. అయితే సదరు ఉత్తర్వులు వారికి వర్తిస్తాయని కూడా స్పష్టంగా లేకపోవడం ఒకలోపం.

నియమనిబంధనలు

గ్రూప్ ఇన్స్యూరెన్సు - సభ్యత్వ చందా చెల్లింపు వివరము

-ఆర్.శ్రీహరిరావు.

ఆం.ప్ర. ఉద్యోగుల గ్రూప్ ఇన్స్యూరెన్సు పనివిధానము సమీక్షించుటకై నియమించబడిన కమిటీ చేసిన సిఫార్సుల మేరకు జారీ చేయబడిన జి.ఒ.యం.ఎస్.నె. 367. ఆర్థిక మరియు ప్రణాళికశాఖ తేది : 15-11-94లో 1993 నూతన వేతనములలో గ్రూప్ఇన్స్యూరెన్స్ చందా చెల్లింపునకు స్కేలు గరిష్ట పరిమితి పెంపుదల, చందాచెల్లింపును రివైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినవి.

(ఐక్యఉపాధ్యాయ, జనవరి 95 సంచిక)

ఇందులో ప్రధానంగా యూనిట్ చందాను రు.10ల నుండి రు.15లకు పెంపుదల చేయడం జరిగింది. ఈ కారణంగా ఇన్స్యూరెన్సు మొత్తము పెరుగుదల కూడా తప్పనిసరి అయింది.

ఉదాహరణకు రు.40లు చందా మొత్తముగానున్నపుడు ఇన్స్యూరెన్సు కవరేజీ రు.40వేల రూపాయలు కాగా సదరు చందా మొత్తము రు.60లకు పెంపుదల చేయబడిన కారణంగా ఇన్స్యూరెన్సు విలువ కూడా రు.60వేల రూపాయలకు పెరగడం జరిగింది.

ఈ పెరుగుదల తే1-11-94 నుండి ఆమలులోకి వచ్చింది.

'86 వేతనాల్లోని ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీము 10సం.ల స్పెగ్రేడ్ 15సం॥ల ఎస్.పి.సి. స్కేలు -1, 22సం.ఎస్.పి.సి. స్కేలు -11లను '93 వేతనాల్లో 8సం॥లకు స్పెగ్రేడ్, 16సం.లకు స్పె.ప్ర.పె.గాను మార్పు చేయడం జరిగింది. 22సం॥ స్కేలు రద్దుపరుస్తూ 24సం.లసర్వీసు పూర్తిచేసిన సందర్భంలో ఒక ఇంక్రిమెంటు అదనంగా మంజూరు చేయబడుతుంది.

86 వేతనాల్లో 10/15/22 సం.ల స్కేళ్లు పొందుతున్నవారు '93 వేతనాల్లో వాటికి సమాన పేస్కేళ్లలో వేతన స్థిరీకరణ పొందడం, తే.1.7.92 తరువాత 8/16 సం.ల సర్వీసులు పూర్తిచేసిన వారు తదనుగుణమైన వేతన స్కేళ్లు పొందుచున్న కారణంగా వీరు గ్రూప్ ఇన్స్యూరెన్సు సభ్యత్వ చందా చెల్లింపును గురించిన అవగాహన నిమిత్తం ఈ వ్యాసం స్కేళ్లవారీగా జి.ఐ ఎస్.చందాచెల్లింపును తెలియపరచడం జరిగింది.

గ్రూప్	యూనిట్లు రేటు నెలచందా	స్కేలు గరిష్ట పరిమితి నుండి - వరకూ
	86 వేతనాల్లో	
A	8 x 10=రు.80.	రు.3500లు, ఆపైన.
B	4 x 10=రు.40.	రు.2440 - 3499.
C	2 x 10=రు.20.	రు.1670 - 2439.
D	1 x 10=రు.10.	రు.1625లు, ఆలోపు.

గ్రూప్	యూనిట్లు రేటు నెలచందా	స్కేలు గరిష్ట పరిమితి నుండి-వరకూ.
	93 వేతనాల్లో	
A	8 x 15=రు.120.	రు.7580లు, ఆపైన.
B	4 x 15=రు.60.	రు.5040 - 7579.
C	2 x 15=రు.30.	రు.3420 - 5039
D	1 x 15=రు.15.	రు.3419లు, ఆలోపు.

కేటగిరీవారి ఉపాధ్యాయుల వేతన స్కేళ్లు - చెల్లించదగు చందా :

కేటగిరీIII ఉపాధ్యాయులు :

86 పి.ఆర్.సి. లో - పేస్కేలు - చందా

ఆర్డినరీ	రు. 1010 - 1800	రు. 20
10. సం.ల స్పె.గ్రే.	రు. 1050 - 1945	రు. 20
15. సం. లస్పె.ప్ర.పో. స్కేలు - I	రు. 1280 - 2440	రు.40
22. సం.ల.స్పె.ప్ర.పో. స్కేలు - II	రు. 1550 - 3050	రు.40

93 పి.ఆర్.సి.లో - పేస్కేలు - చందా

రు. 1975 - 4010	రు. 30/-
రు. 2075 - 4275	రు. 30/-
రు. 2525 - 5390	రు. 60/-
రు. 3110 - 6380	రు. 60/-

కేటగిరీII ఉపాధ్యాయులు :

ఆర్డినరీ -	రు. 1280 - 2440	రు. 40
10. సం. ల స్పె.గ్రే	రు. 1330 - 2630	రు. 40
15. సం.ల స్పె.ప్ర. పో.స్కేలు -I	రు. 1550 - 3050	రు. 40
22. సం.ల. స్పె.ప్ర.	రు. 1980 - 3500	రు. 80
పో. స్కేలు-II	రు. 1810 - 3230	రు. 40

93 పి.ఆర్.సి.లో -

రు. 2525 - 5390	రు. 60
రు. 2600 - 5580	రు. 60
రు. 3110 - 6840	రు. 60
రు. 3640 - 7580	రు. 120
రు. 3310 - 6840	రు. 60

కేటగిరీI ఉపాధ్యాయులు :

అర్డినరీ :	రు. 1550 - 3050	రు. 40
10.సం.లస్పె.గ్రే	రు. 1810 - 3230	రు. 40
15. సం. లస్పెప్ర. పో. స్కేలు-I	రు. 1980 - 3500	రు. 80
22. సం. లస్పె.ప్ర.పో. స్కేలు-II	రు. 2410 - 4050	రు. 80
Do	రు. 2150 - 3690	రు. 80

93 పి.ఆర్.సి.లో

రు. 3110 - 6380	రు. 60
రు. 3310 - 6840	రు. 60
రు. 3640 - 7580	రు. 120
రు. 4400 - 8700	రు.120
రు. 3880 - 8140	రు. 120

93 వేతనాల్లో 8/16 సం.ల స్కేళ్ల ప్రకారం :

జి.ఓ (పి) నెం. 362 ఆర్థిక తేది : 28.10.94 ప్రకారం తేది : 1.7.92 నుండి 8/16 సం. స్కేళ్లు ప్రవేశపెట్టబడినవి. ఆర్థికలాభం తే : 1.4.93 నుండి మాత్రమే కేటగిరీ వారీ జి.ఐ. ఎస్. చందా చెల్లింపును పరిశీలించండి (ఐ.ఉ. డిశంబరు '94)

కేటగరీ III ఉపాధ్యాయులకు పేస్కేలు చందా :

ఆర్డినరీ	రు. 1975 - 4010	రు.30.
8సం.స్పె.గ్రే.	రు. 2075 - 4275	రు.30.
16 సం.స్పె.ప్ర.పో	రు. 2525 - 5390	రు.60.

కేటగిరీII ఉపాధ్యాయులకు

ఆర్డినరీ	రు. 2525 - 5390	రు.60.
8సం.స్పె.గ్రే.	రు. 2600 - 5580	రు.60.
16సం.స్పె.ప్ర.పో	రు. 3110 - 6380	రు.60.

కేటగిరీI ఉపాధ్యాయులకు

ఆర్డినరీ	రు. 3110 - 6380	రు.60.
8సం.స్పె.గ్రే.	రు. 3310 - 6840	రు.60.
16సం.స్పె.ప్ర.పో	రు. 3640- 7580	రు.120.

విద్యారంగం తీరుతెన్నులు

విద్యారంగం శిక్షణ విధానాలు

- యస్. సత్యనారాయణా చార్యులు

ఉపాధ్యాయ వృత్తి మిక్కిలి శ్రమతో కూడినదనుట వాస్తవం. విద్యా వంతులైన తల్లి దండ్రులు తమ పిల్లలకు ప్రథమ గురువులు. విజ్ఞాన వికాసంతో బోధనా విధానాలకు విలువలు పెరిగాయి. విద్యార్థుల మానసిక స్థితి నెరిగి సంయమనంతో శిక్షణ ఇచ్చుట సాధారణ విషయం కాదు. ఒక క్లాసులో 40-60 మందికి వారి బౌద్ధిక స్థాయిని బట్టి బోధించుట చాలా జటిలమైనపని. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానార్జన ఆవశ్యకత, దానిని అభివృద్ధి చేసుకొనే విధానం, ఉపయోగం గురించి శిక్షణ ఇస్తారు.

ఉపాధ్యాయులు శ్రద్ధాసక్తులతో తమ వృత్తిని స్వీకరించి, అందులో ప్రావీణ్యం సంపాదిస్తారు. అనుభవం ఆధారంగా బోధన కళగా రూపొంది, విద్యార్థులకు మధురానుభూతిని కలిగిస్తుంది. విద్యార్థుల హృదయాలపై చెరగని ముద్రను వేసే శిక్షణను, ప్రముఖ విద్యావేత్తలు కళగా అభివర్ణించారు. అందుకు శిక్షణ సిద్ధాంతాలను అధ్యయనం చేయడమే కాక, అభ్యాసం గావించి అచరించుట ద్వారా, సత్ఫలితాలను చూడగలుగుతాం.

ఒకప్పుడు "విషయం" ప్రధానంగా భావించి బోధించేవారు. 19వశతాబ్దం నుంచి "విద్యార్థి బోధనకు కేంద్రబిందువైనాడు. అనగా విద్యార్థి స్వేచ్ఛగా విషయ పరిశీలన అధ్యయనం చేస్తుంటే ఉపాధ్యాయుడు మార్గదర్శిగా సహకరిస్తుంటాడు. ప్రముఖ విద్యా శాస్త్రవేత్తలు రూసో, ఫ్రజెల్, హర్బర్ట్ స్పెన్సర్ ఇత్యాదులు నూతన బోధనా పద్ధతులను ప్రపంచానికి అందించగా, ఆ మార్గంలో నేడు విద్యాబోధన సాగుచున్నది. ఈ విధానం ప్రకారం విద్యార్థి ఆడుతూపాడుతూ క్రియాశీలుడై విద్యార్జన చేస్తాడు.

ఈ వృత్తికి ప్రత్యేకమైన ప్రతిపత్తి కలదనుట యధార్థం. మాన్యులు మొదలు మహానాయకుల వరకు అధ్యాపకుల వద్ద క్రమశిక్షణతో విద్య నేర్చినవారే. ఉపాధ్యాయుల పట్ల వారికున్న గౌరవ ఆదరాభిమానాలు విస్తృతాలు. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధా నైపుణ్యంతో విద్యార్థులకు తర్ఫీదునిచ్చి, గౌరవ పాత్రులగుచున్నారు. వారి వల్ల ఆ వృత్తికి ఆదర మర్యాదలు లభించుట అభినందనీయమే. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో ఎందరో ఉపాధ్యాయుల సత్కరింపబడుట, ఆ వృత్తి గౌరవాన్ని ఇనుమడింప చేస్తుంది.

శిక్షణా విధానాలు

1. ఉత్తమ శిక్షణలో మార్గదర్శకత్వం :

ఉపాధ్యాయుడు బాలుని మనోద్వారము తెరచి అతనిని స్వతంత్రంగా ఆలోచింపచేస్తాడు. ప్రశ్నించుటకు, తర్కించుటకు ప్రోత్సహిస్తూ ప్రతిక్షణం మార్గదర్శకత్వం వహిస్తాడు.

2. ఉత్తమ శిక్షణకాలంబనాలు - దయ సానుభూతి :

విద్యార్థుల పట్ల దయ, సానుభూతి కలిగి, దోషాలను సరిదిద్దుతూ ఉత్తమునిగా తీర్చిదిద్దునదే ఉత్తమ శిక్షణ. ప్రత్యేక శిక్షణ పొందిన వారిలో ఈ గుణాలు మనం చూడగలం. అయినా కొందరు స్వధర్మం విస్మరించిన సందర్భాలు లేకపోలేదు. అప్పుడు వారిచ్చు శిక్షణ ఉత్తమ శిక్షణ కాదు.

3. ఉత్తమ శిక్షణకాధారం - ప్రణాళిక బద్ధమైన బోధన :

ఉపాధ్యాయుడు అనునిత్యం తను బోధించు పాఠాన్ని ఒక పథకం ప్రకారం బోధిస్తాడు. ఇక్కడ తడపాటు, బెదురు, సంకోచాలకు స్థానముండదు. విద్యార్థుల అనుమానాలు, సందేహములు తీర్చిన వారి మనస్సు తేలిక పడుతుంది.

4. ఉత్తమ శిక్షణకు విద్యార్థుల సహకారం ఆవశ్యకం :

విద్యాబోధన ఒక పక్షం కాదు. అధ్యాపకుడు విద్యార్థుల సహకారంతో బోధన కార్యం పూర్తిగావిస్తాడు. వారి తోడ్పాటు లేనిదే శిక్షణ సఫలీకృతం కాదు. అనుభవజ్ఞుడైన ఉపాధ్యాయుడు, విద్యార్థుల మనోభావాలనెరిగి, వారి సహకారంతో తమ శిక్షణను ఆదర్శవంతంగావిస్తాడు.

5. ఉత్తమ శిక్షణలో ఉత్తమ సూచనలు :

ఉపాధ్యాయుడు విద్యార్థులకు సహృదయంతో మంచి సూచనలనిస్తాడు. వాటిని విద్యార్థులు సాదరంగా స్వీకరించి ఆచరణ ద్వారా సత్ఫలితాలు సాధిస్తారు. ఉపాధ్యాయుడు శ్రమిస్తూ సానుభూతితో ప్రవర్తించి, తమ సూచనల ద్వారా విద్యార్థుల మన్ననలకు పాత్రుడవుతాడు. అవి వారికి ఆదేశాలుగా తోచరాదు.

6. ఉత్తమ శిక్షణలో ప్రజాస్వామ్యం :

ఉత్తమ శిక్షణలో ప్రజాస్వామ్యానికి పెద్దపేట వేస్తారు. క్లాసులో అట్టి వాతావరణం ఏర్పరచడం ద్వారా హెచ్చు తగ్గులకు స్థానం ఉండదు. విద్యార్థి ధనికుడా, నిర్ధనుడా అన్న ప్రశ్నకు తావులేదు. అందరిపట్ల సమదృష్టి కలిగి సమాదరిస్తూ ఇచ్చే శిక్షణ ఉత్తమ శిక్షణ అనబడుతుంది.

7. ఉత్తమ శిక్షణ - ప్రేరణ :

విద్యార్థుల వ్యక్తిత్వ వివేకానికి అధ్యాపకుల ప్రేరణ అవసరం మంచి వాతావరణం ఏర్పరచి విద్యార్థులను ఉత్తేజపరచువని ఉపాధ్యాయులది. వారినే పర్యవేక్షిస్తూ సవ్యమైన పంథాలో సాగిపోయేటట్లు ప్రేరేపించి సహకరిస్తాడు.

8. ఉత్తమ శిక్షణ - అభ్యుదయ బోధన :

ఉపాధ్యాయుడు పూర్వానుభవం ఆధారంగా బోధనా విధానంలో కొంత సంస్కరణ గావించి, శిక్షణ గరపడం తెలిసినదే. విద్యార్థుల వ్యక్తిగత అభిరుచులు, అలవాట్లు, నైపుణ్యం ఇత్యాదుల్లో, వారి సాంఘిక, సాంస్కృతిక ఔన్నత్యంలో ప్రగతిని చూచినప్పుడు, కాలానుగుణంగా ఉపాధ్యాయుని శిక్షణలో తగిన మార్పును దర్శించడం సహజమే. అది అవసరం కూడా.

9. ఉత్తమ శిక్షణతో సందేహనివృత్తి :

విద్యార్థులు ఏస్థాయిలో ఉన్నా సందేహాలుండటం సహజమే. వాటిని తొలగించే ప్రక్రియ ఓర్పుతో నేర్పుతో జరగాలి. అందుకు శిక్షణలో నిష్ణాతులైన వారు మందస్మిత వదనంతో హృదయానికి హత్తుకొనేలా బోధించి, సకల సందేహాలను నివృత్తి గావిస్తారు. అదే సరి అయిన బోధన.

10. ఉత్తమ శిక్షణలో ఉత్తమ మూల్యాంకనం :

నేటి విద్యాబోధనలో ఎంతో మార్పువచ్చింది. ఉపాధ్యా శిక్షణ పొందినవారు విద్యార్థుల జ్ఞానాన్ని శాస్త్రీయ పద్ధతిలో విలువకట్టుతున్నారు. పరీక్షా విధానంలో మార్పుల ద్వారా ఉత్తమ విలువలు గుర్తించి, విద్యార్థులకు న్యాయం కలిగించడం, ఉపాధ్యాయులు తమ కర్తవ్యంగా భావిస్తున్నారు. ఈ దిశలో అవిరళ కృషి సాగుచుండుట హర్షదాయకం. ఉత్తమ శిక్షణ సిద్ధాంతాలనెరిగి బోధన సాధనంగా, విద్యార్థుల భవితవ్యం రూపొందించే ఉపాధ్యాయులు అభినందనీయులు.

నేటి ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంచి ఆదర్శ ప్రాయమైన నడవడితో ఇతోధిక సత్ఫలితాలు సాధించగలరని ఆశిద్దాం.

మధ్యాహ్న భోజన పథకానికి యు.టి.యఫ్. మద్దతు

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేస్తానన్న ప్రభుత్వ విధానానికి యు.టి.యఫ్. మద్దతు ప్రకటిస్తున్నది. అందువలన పేదవిద్యార్థుల హాజరు పెరిగి, వారు చదువుకొనే అవకాశాలు మరింత మెరుగవుతాయి. అయితే ఈ స్కీము విద్యార్థులకు భోజనాలు వండిపెట్టేదిగా కాకుండా పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ఉపాధ్యాయుని ద్వారా బియ్యం అందజేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. బియ్యం పంపిణీ బాధ్యతను ఉపాధ్యాయుడి నుండి తప్పించి నేరుగా తల్లిదండ్రులకు చౌకదుకాణం నుండి సప్లయి చేసే ఏర్పాటు చేయాలని విజయవాడలో జరిగిన యు.టి.యఫ్. రాష్ట్రకార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

నల్గొండ జిల్లా చిట్యాల మండల ధర్నా

యు.టి.యఫ్. రాష్ట్ర కార్యవర్గం 17.9.95న విజయవాడలోని చెన్నుపాటి భవనంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత శ్రీ యం.నరహరి సంతాపతీర్మానాలు ప్రవేశపెట్టారు. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వెంకటస్వామి వివిధ జిల్లాలలో జరిపిన ప్రదర్శనలు-ధర్నాలు, చేరిన సభ్యత్వం, సేకరించిన జనరల్ ఫండ్ వివరాలతో కూడిన నివేదిక యిచ్చారు. పత్రిక సంపాదకులు శ్రీ కె.కేశవరెడ్డి పత్రిక నివేదిక ప్రవేశపెట్టారు. గుర్తింపు పొందిన సంఘాలు ప్రభుత్వంతో జరిపిన చర్చల సారాంశాన్ని అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.జోజయ్య వివరించారు.

వివిధ జిల్లాల బాధ్యులు శ్రీయుతులు బి.మోహనరావు (శ్రీకాకుళం) కె.కుళ్లాయప్ప (అనంతపురం) ఖమృద్దీన్ (మహబూబ్‌నగర్) పి.పుల్లయ్య (తూర్పుగోదావరి) యం.వి. కృష్ణ (నెల్లూరు) శ్రీరాం (ఖమ్మం)


నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలధర్నా

వి.విశ్వనాథం (గుంటూరు) కె.ఆదినారాయణ (ప్రకాశం) కె.రామచంద్రారెడ్డి (చిత్తూరు) యం.రంగస్వామి(కర్నూలు) యం.సుందరయ్య (వరంగల్) యన్.వేణుశ్రీ (కరీంనగర్) నారాయణరెడ్డి (అదిలాబాద్) దత్తాత్రిరావు (నిజామాబాద్) యన్.రమణయ్యశాస్త్రి (హైదరాబాద్) బి.నాగేశ్వరరావు (కృష్ణ) సిహెచ్. సుభాష్‌చంద్రబోస్ (పశ్చిమగోదావరి)మొదలగువారు ఆయా జిల్లాశాఖల నివేదికలు యిస్తూ సంఘపత్రికా నివేదికలపై సూచనలు చేశారు. జిల్లా, మండల, పట్టణశాఖలు జరిపిన ధర్నాల గురించి వివరించారు. స్థానిక సమస్యలు కూడా పరిష్కారమైన వివరాలు తెలియజేశారు. జిల్లాలలో ఇప్పటికే సభ్యత్వ కోటాలు అధిగమిస్తున్న తీరు, జనరల్‌ఫండ్ యెడల ఆదరణ వివరించారు. అన్ని కోటాలు అధిగమించగలమని తెలిపారు.


నల్గొండ జిల్లా [illegible] మండల ధర్నా

సమస్యలపై తీర్మానాలు

1) ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారము చేసిన వెంటనే ఉపాధ్యాయులను కలవరపరుస్తున్న విద్యాబిల్లును వాయిదా వేసినందులకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గార్కి ఈ కార్యవర్గం అభినందనలు తెలియచేస్తుంది. ఉపాధ్యాయ సంఘాలతో సవివరంగా చర్చించిన తర్వాత మాత్రమే దాని కనుగుణంగా విద్యాబిల్లును తిరిగి రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

2) ఆచార్య కోనేటి రామకృష్ణారావు సిఫారసులననుసరించి రూపొందించిన విద్యాబిల్లుకు వ్యతిరేకంగా జరిగిన మండల, జిల్లాస్థాయి ఆందోళనలో పెద్దఎత్తున ఉపాధ్యాయులను సమీకరించిన కార్యకర్తలకు, పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, కార్యకర్తలకు ఈ


నల్గొండ జిల్లా డిండి మండల ధర్నా

కార్యవర్గం అభినందనలు తెలుపుతూ భవిష్యత్ పోరాటాలలో కూడ అదే స్ఫూర్తితో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తుంది.

3) నిత్యమూ ఉపాధ్యాయఖాళీలు భర్తీ చేస్తామని చెబుతున్న ప్రభుత్వము విద్యాసంవత్సరం ప్రారంభమై 3 మాసాలు దాటినా గత ప్యానల్ వెయిటింగు లిస్టులోని వారికి ఉద్యోగాలీయలేదు. మున్సిపల్ పాఠశాలలకు రిక్రూట్‌మెంటు నిబంధనలు తయారు చేయలేదు. అసలే అనేక విమర్శలకు గురియవుతున్న ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలో ఖాళీలు భర్తీచేయనందున అస్తవ్యస్థ పరిస్థితులేర్పడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు పిల్లలను ఆకర్షించాలన్నా పాఠశాలలో చేరిన వారిని డ్రాప్ అవుట్ కాకుండా నిలపాలన్నా వెంటనే అన్ని క్యాడర్ల ఖాళీలు భర్తీచేయాలి. అవసరమైతే నిబంధనలు సవరిరి అయనా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి.

4) మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ బియ్యపు పంపిణీ బాధ్యత ఉపాధ్యాయుల నుండి

M. నగర్ జిల్లా బల్మూరు మండల ధర్నా

తప్పించి నేరుగా తల్లిదండ్రులకు చౌకదుకాణదారుడే సప్లయి చేసే ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

5) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నేటికినీ 1993 పి.ఆర్.సి. బకాయిలు చెల్లించనందులకు ఈ కార్యవర్గం తీవ్ర నిరసన తెలుపుతూ వెంటనే పి.ఆర్.సి. బకాయిలు విడుదల చెయ్యాలని కోరుతూ తీర్మానించడమైనది.

6) ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలు జి.ఓ. 40కి 19.5.93లో కుదిరిన అగ్రిమెంటు ప్రకారం సవరణలు చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యానికి ఈ కార్యవర్గం నిరసన తెలుపుతుంది. అలాగే ఏకసభ్య కమిషన్ సిఫారసుల ప్రకారము ఎ.పి.ఎడ్యుకేషన్ సర్వీసు నిబంధనలు తయారు చేయుటలో కూడ


M. నగర్ జిల్లా మాడ్గుల మండల ధర్నా

జాప్యం జరుగుతుంది. ఫలితంగా అన్నిస్థాయిల ప్రమోషన్లు ఆగిపోయాయి. కాని క్యాడర్ల ప్రమోషన్లిచ్చినా ఏ మేనేజమెంటు కా మేనేజ్‌మెంట్ యిచ్చారేగాని ఉమ్మడి సీనియారిటీ జాబితాలు పాటించలేదు. దీనివల్ల ఉపాధ్యాయులలో అసంతృప్తి, అనైక్యత పెరిగిపోతుంది. కావున జాప్యం చేయకుండా వెంటనే సర్వీసు నిబంధనలు రూపొందించి అన్నిస్థాయిలలో ప్రమోషన్లీయ కోరుతూ తీర్మానించడమైనది.

7) జూనియరు కళాశాలలు తెరిచి 3 నెలలయినా ఇన్‌సర్వీసు కోటా జె.యల్.పోస్టులు భర్తీచేయనందులకు ఈ కార్యవర్గం ఆందోళన తెలుపుతూ అన్ని జోనుల్లో వెంటనే జె.యల్.ఖాళీలు భర్తీ చెయ్యాలని, ఏ సబ్జక్టులోనైనా సరిపడు అభ్యర్థులు లభించనిచో క్యాటగిరి-3 నుండి భర్తీ చెయ్యాలని కోరుతూ తీర్మానించడమైనది.

8) అప్‌గ్రేడెడ్ యస్.జి.బి.టి. ఉపాధ్యాయులను 1.1.76 నుండి, అప్‌గ్రేడెడ్ భాషా పండితులను10.8.88నుండి సర్వీసు రెగ్యులరైజు చేసి,


M. నగర్ జిల్లా ఉప్పునుంతల మండల ధర్నా

క్యాడరు సర్వీసుగా పరిగణించి పేఫిక్సేషనులు యఫ్.ఆర్. 22బి. నిబంధన వర్తింపచెయ్యాలని కోరుతూ తీర్మానించడమైనది.

9) రెగ్యులర్ ఖాళీలలో అప్రెంటిస్ విధానం రద్దుచేయాలి. అప్రెంటిస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ టైంస్కేలు, అన్నిరకాల సెలవులు వర్తింపచెయ్యాలి.

10) 1.7.92-1.1.93 మధ్య రెగ్యులర్ పోస్టులలో విలీనమయిన ఉపాధ్యాయులకు రెగ్యులర్ వేతన రక్షణ కల్పించాలి.

11) 3/5 సంవత్సరములు పూర్తిచేసిన స్థానిక సంస్థల పాఠశాలలకు గ్రాంటు-ఇన్-ఎయిడ్ మంజూరు చెయ్యాలి.

12) మహిళా ఉద్యోగులకు 4 నెలలు మెటర్నటీ సెలవు మంజూరు చెయ్యాలి.


M. నగర్ జిల్లా ఆత్మకూరు మండల ధర్నా

13) గిరిజన ఉపాధ్యాయులకు సర్వీసు రూల్సు తయారు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పరిగణించాలి.

14) సింగరేణి ఉపాధ్యాయుల సమస్యలు చాల రోజులుగా నిర్లక్ష్యం చేస్తున్న మేనేజ్‌మెంట్ వైఖరిని ఈ కార్యవర్గం ఖండిస్తూ ఈ నెలాఖరులోగా సమస్యలు పరిష్కరించకపోతే అక్టోబరు 2వ వారములో ప్రత్యక్ష చర్యలు చేపట్టాలని ఈ కార్యవర్గం తీర్మానిస్తుంది.

రాజధానిలో రాయబారాలు

ముఖ్యమంత్రికి మెమోరాండం: గుర్తింపుపొందిన సంఘాల కో-ఆర్డినేషన్ కమిటీ (C.C.R.T.U.) పక్షాన ఒక ప్రతినిధివర్గం నూతన ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడుగారిని 13.9.95న కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండం సమర్పించినది. రామకృష్ణరావుకమిటీ

M. నగర్ జిల్లా కల్వకుర్తిలో ధర్నా

సిఫారసులకు అనుగుణంగా శాసనసభలో ప్రవేశపెట్టిన విద్యాబిల్లు విషయమై ఉపాధ్యాయ సంఘాలతో సవివరంగా చర్చించాలని, ఉపాధ్యాయ సమస్యలపై ఒకసమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

విద్యాశాఖను కూడా తమ ఆధీనములోనే కలిగివున్న ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించి, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలపై చర్చించడానికి త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన మీదటే తగిన సవరణలతో విద్యాబిల్లును పునఃప్రవేశపెడతామని కూడా వారు హామీనిచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన యీ ప్రతినిధి బృందంలో యు.టి.యఫ్.తరపున శ్రీయుతులు డి.రామిరెడ్డి, ఎ.వెంకటస్వామి, కె.జోజయ్య, యస్.రమణయ్యశాస్త్రి పాల్గొన్నారు.


గుంటూరు జిల్లా వినుకొండ మండల ధర్నా

విద్యాశాఖ కార్యదర్శితో చర్చలు: ప్రభుత్వస్థాయిలో అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడానికి విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యం.వి.పి.సి.శాస్త్రి గారు గుర్తింపుపొందిన సంఘాలతో ది.13.9.95న ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సంఘాల పక్షాన 25 సమస్యలతో కూడిన మెమోరాండం యివ్వబడింది. దానితోపాటు 13.7.95న జరిగిన ఆం.ప్ర.సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించి విద్యాశాఖకు తగుచర్య నిమిత్తమై బదిలీ చేయబడిన 8 అంశములు కూడా జతచేయబడినవి.

జి.ఓ. 40కు తగిన సవరణలతో సరిక్రొత్తగా పాఠశాల విద్యా సబార్డినేట్ సర్వీసు నిబంధనలను రూపొందించుట; ఏకసభ్య (సుందరేశన్) కమీషన్ సిఫారసుల మేరకు ఆం.ప్ర.ఎడ్యుకేషన్ సర్వీసు నిబంధనలను విడుదల చేయుట; నోషనల్ యింక్రిమెంట్లు సర్వీసును 10/15/22సం॥ల


M. నగర్ జిల్లా నాగర్ కర్నూలు ధర్నా

స్కేళ్ళకు పరిగణించుట; పండుగ, విద్య మొ॥ అడ్వాన్సుల నిమిత్తం అదనపు నిధులను విడుదల చేయుట; అప్‌గ్రేడెడ్ భాషా పండితులకు యఫ్.ఆర్.22-బి ప్రకారము వేతన నిర్ణయము చేయుట; 6,7తరగతులకు చెందిన రెండు సెకండరీ గ్రేడు పోస్టులు బి.యిడి. పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయుట, 7,10 తరగతుల పరీక్షల నిర్వహణకు, వాల్యుయేషన్‌కు యిచ్చెడి రెమ్యునరేషన్‌ను పెంచుట, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1993 పి.ఆర్.సి. బకాయిల గ్రాంటు విడుదల చేయుట; అప్రెంటిస్ టీచర్లకు కన్సాలిడేటెడ్ పేకు బదులుగా రెగ్యులర్ స్కేలు వర్తింపజేయుట, అర్థమిలియన్ పథకము క్రింద నియమించబడిన ఉపాధ్యాయుల మరియు ప్రత్యేకోపాధ్యాయుల సర్వీసును పెన్షన్‌కు, లీవుకు, ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీముకు పరిగణించుట, జిల్లాలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిలు ఏర్పాటు చేయుట అనునవి ఆ సమస్యలలో ముఖ్యమైనవి.


గుంటూరు జిల్లా గురజాల మండల ధర్నా

పై సమస్యలపై జరిగిన చర్చల ననుసరించి తగుచర్యలు తీసుకొను నిమిత్తం విద్యాశాఖ, ఆర్థికశాఖల అధికారులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. పరిస్థితిని రివ్యూ చేయుటకు ది.23.9.95న మరల గుర్తింపు సంఘాల నాయకులతో మరో సమావేశం జరుగుతుంది. మరికొన్ని సమస్యలపై చర్చించడానికి ది.7.10.95న మరొక సమావేశం జరుగనున్నది.

కమీషనర్‌తో చర్చలు : ది.11.9.95న పాఠశాల విద్యా కమీషనర్ డా॥పి.సుబ్రహ్మణ్యంగారితో వివిధ స్థాయిలలో అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయ సమస్యలపై సుదీర్ఘంగా 4 1/2 గంటలపాటు చర్చలు జరిగాయి. గుర్తింపు గల సంఘాలు కో ఆర్డినేషన్ కమిటీగా ఏర్పడక పూర్వంవేర్వేరుగా యిచ్చిన మెమెరాండములకు సంబంధించి మొత్తం 45 సమస్యలపై సవివరమైన చర్చ జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు వుండీ,


ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండల ధర్నా

అమలు జరుపడంలో వస్తున్న అభ్యంతరాలపై స్పష్టమైన సూచనలతో జిల్లా అధికారులకు ఉత్తర్వులు యిస్తామని, డైరెక్టరేట్ స్థాయిలోని సమస్యలపై తగుచర్యలు తీసుకొంటామని, ప్రభుత్వస్థాయిలో పరిష్కరింప బడవలసిన సమస్యలపై తగు ప్రతిపాదనలను వెంటనే పంపుతామని కమీషనర్‌గారు హామీనిచ్చారు.

యు.టి.యఫ్.పక్షాన యిచ్చిన 26 సమస్యలపై చర్చలు జరిగి, నిర్ణయాలు గైకొనబడినవి. అవి.

ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాల ప్రాతినిధ్యాలకు 30రోజులలో జవాబివ్వాలని వున్న ప్రభుత్వ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని సూచనలిస్తామన్నారు. జి.ఓ.40 ననుసరించి అన్నిజిల్లాలలో సీనియారిటిలిస్టులు తయారుచేసి, ప్రమోషనులిచ్చుటకు తగు సూచనలిస్తామన్నారు. అప్‌గ్రేడెడ్ బి.యిడి.ల సర్వీసును 10/15సం॥ల స్కేళ్లకు

ఖమ్మం జిల్లా మధిర మండల ధర్నా

పరిగణించుటపై సవరణ ఉత్వర్వులిస్తామన్నారు. 45సం॥ల వయస్సు నిండినవారికి డిపార్టుమెంటల్ పరీక్షల నుండి మినహాయింపుపై స్పష్టమైన సూచనలిస్తామన్నారు. స్టైఫండరీ టీచర్సుకు అన్నిరకాల సెలవులు వర్తించే విధంగా వివరణ ఉత్తర్వులను త్వరలో యిస్తారు. అదనపు యింక్రిమెంట మంజూరులో ఉత్పన్నమైన సమస్యలపై వివరణ ఉత్తర్వులు యిస్తారు. ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు 1993 సెలవు నిబంధనలను వర్తింపజేస్తూ ఉత్తర్వులిస్తామన్నారు. జిల్లా పరిషత్‌లలోని అన్‌ఎయిడెడ్ పోస్టులను గ్రాంటు-ఇన్-ఎయిడ్‌కు అనుమతించడం, మున్సిపల్ పాఠశాలలోని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం, 1989లో సెకండరీ గ్రేడు పోస్టులలోనికి బదిలీ చేయబడిన హిందీ పండితులను తిరిగి హిందీ పండితుల పోస్టులలోనికి బదిలీచేయడం మొదలగు సమస్యలపై తగు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.


ఖమ్మం జిల్లా కామేపల్లి ధర్నా

విజయనగరం జిల్లాలో రాష్ట్రప్రధాన కార్యదర్శి పర్యటన

విజయనగరంజిల్లాలో రాష్ట్రప్రధాన కార్యదర్శి 1995 సెప్టెంబర్ 24,25 తేదీలలో పర్యటించి, వివిధ సమావేశాలలో పాల్గొని, స్థానిక, జిల్లా అధికారులతో రాయబారములు జరిపిరి.

సెప్టెంబరు 24వ తేదీ ఉదయం, విజయనగరంజిల్లాలో ఇటీవల ఉద్యోగం పొందిన 1994 డి.యస్.సి.ఉపాధ్యాయుల సమావేశం శ్రీ ఎ.శేషగిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ రాము సమావేశ ప్రాధాన్యత వివరించారు. శ్రీ ఎ.వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని, అప్రెంటిస్ ఉపాధ్యాయులు రెగ్యులర్ పోస్టులలో పరిచేస్తున్నారు కాబట్టి వారికి టైంస్కేలు యివ్వాలని, అందునిమిత్తం ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని వారి మిగిలిన సమస్యలు కూడా త్వరలో పరిష్కరిస్తామని


ఖమ్మం జిల్లా కొత్త గూడెం మండల ధర్నా

తెలిపిరి. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మురళీధరరావు సందేశము యిచ్చిరి.

మధ్యాహ్నం శ్రీ రామునాయుడు అధ్యక్షతన జిల్లా కార్యవర్గం జరిగింది. శ్రీ యం.మురళీధరరావు జిల్లా నివేదిక ఇవ్వగా 15మంది వరకు మండల బాధ్యులు వారి నివేదికలు యిచ్చిరి. జిల్లాలో ఇప్పటికే 600పైగా సభ్యత్వం చేరిందని, వేయి సభ్యత్వం దాటి చేర్పించగలమని చెప్పిరి. శ్రీ ఎ.వెంకటస్వామి మాట్లాడుతూ, ఇటీవల రామకృష్ణారావు కమిటీ రిపోర్టు, విద్యాబిల్లుపై జరిగిన చారిత్రాత్మకమైన పోరాటాన్ని గురించి, ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి వివరించిరి. క్యాంపెయిన్లు జయప్రదం చేయాలని కోరిరి.

25వ తేదీ ఉదయం జిల్లా విద్యాశాఖాధికారితో రాయబారం, మధ్యాహ్నం జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.తో రాయబారం జరిపి, జిల్లాలోని అనేక



ఖమ్మం జిల్లా భద్రాచలం ధర్నా

సమస్యలు, పేరుకుపోయిన విషయం వివరించి, ప్రమోషనులు, అక్రమ డెప్యుటేషనులు, పి.యఫ్.సమస్యలు మొదలగు విషయాలపై చర్చలు జరిపి, నిర్ణయాలు గైకొనిరి.

అలాగే భోగాపురం మండల యం.డి.ఓ.ను కలిసి అక్షరజ్యోతి కార్యక్రమంలో కమిటీల నియామకంలోను, డెప్యూటేషన్ల లోను జరుగుతున్న అక్రమాలు వివరించగా సరిచేస్తానని వారు హామీయిచ్చిరి. డెంకాడ మండలంలో సమస్యల పరిష్కారంగాక ధర్నాకు నోటీసు యిస్తే యం.ఇ.ఓ. అక్రమచర్యలను యం.డి.ఓ.కు వివరించగాతక్షణ చర్యలుగైకొంటామని, ధర్నా వాయిదా వేయాలని కోరిరి. కొత్త వలస మండల యం.డి.ఓ.తో కూడా మాట్లాడగా అక్కడి సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని హామీ యిచ్చిరి.



ఖమ్మం జిల్లా గార్లమండల ధర్నా

అనంతపురం జిల్లాశాఖ నూతన కౌన్సిల్ సమావేశం

విద్యాగోష్ఠి : తొలుత రామకృష్ణారావు కమిటీ సిఫార్సులపై జరిగిన విద్యాగోష్ఠిలో యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి పాల్గొని కమిటీ సిఫార్సులలోని విద్యా ప్రయోజనాలకు ప్రతికూలమైన అంశాలను విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ యస్.ఆనందనాయుడు ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు సంఘటితంగా పోరాడటం ద్వారానే సమస్యల్ని పరిష్కరించుకొనగలుగుతారని చెప్పారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బి.కె.పార్థసారథి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సుదర్శన్‌శర్మ సందేశాలు యిస్తూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని చెప్పారు.

కౌన్సిల్ సమావేశం: కౌన్సిల్ సమావేశం శ్రీ పి.యం. ఖాన్

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల ధర్నా

అధ్యక్షతన జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ యన్.శంకరనారాయణ కృషినివేదికను, ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు నిర్వహించిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శివర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు శ్రీ పి.యం.ఖాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ యన్.శంకరనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ టి.ఇమామ్‌సాబ్ కార్యదర్శులు : శ్రీయుతులు జి.మహమ్మద్‌ఆలీ. కె.ఓబళేసు, యన్.వేణుగోపాలరెడ్డి, ఎ.గురుస్వామి, మస్తాన్, ఆర్.శంకరరెడ్డి, ఇ.అంజనరెడ్డి, కె.నాగచంద్రుడు, కె.నాగేంద్రబాబు, కుమారి యం.ప్రగతి.

ఖమ్మం జిల్లా చింతూరు మండల ధర్నా

ప్రైవేటీకరణకు విద్యని బలిపెట్టవద్దు

విద్యారంగంలో విలువలను దిగజార్చి, ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కారణంకాగల రామకృష్ణారావు కమిటీ సిఫార్సులను తిప్పికొట్టే లక్ష్యంతో సమైక్య పోరాటానికి సన్నద్ధం కావాలని యు.టి.యఫ్. రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ డి.రామిరెడ్డి పిలుపు యిచ్చారు.

యు.టి.యఫ్. కడప జిల్లాశాఖ ఆధ్వర్యంలో వివేకానంద ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో 20.8.95న జరిగిన విద్యా మహాసభలో ఆయన ప్రసంగించారు. జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ బి.సుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. అన్ని రంగాలను ప్రైవేటుపరం చేయాలని పరుగులు తీస్తున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విచక్షణా రహితంగా విద్యని కూడా పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు యత్నిస్తున్నాయని రామిరెడ్డి దుయ్యబట్టారు. పాఠశాలల నిర్వహణకై పంచాయతీ కమిటీలను ఏర్పాటు చేయాలనడం, పన్నులు వసూలుచేసి ఆ డబ్బుతో పాఠశాలలు నడిపించాలని సూచించడం ఆచరణలో దుష్ఫలితాల నిస్తాయని.



ఖమ్మం జిల్లా బయ్యారం మండల ధర్నా

విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నమవుతుందని ఆయన హెచ్చరించారు.

ముఖ్యఅతిథిగా హాజరయిన జిల్లా పరిషత్ ఛైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి ప్రసంగిస్తూ విద్యావిధానంలోని లోపాలను సరిదిద్దాలన్న తపనతో ప్రభుత్వం ఈ కమిటీని నియమించిందని, కాని కమిటీ నివేదికలోని కొన్ని అంశాలను తాను కూడా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు.

విద్యావ్యవస్థలో బానిస విధానం వద్దు

రామకృష్ణారావు కమిటీ సిఫార్సులను అమలు జరిపితే విద్యావ్యవస్థలో బానిసవిధానాన్ని ప్రవేశపెట్టడమవుతుందని యు.టి.యఫ్. కడపజిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ బీరం సుబ్బారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ సి.కృష్ణంరాజు, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ డి.రామిరెడ్డి ఆరోపించారు. కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యని

కృష్ణా జిల్లా తోట్ల వల్లూరు ధర్నా

ప్రైవేటుపరం చేయ ప్రయత్నిస్తున్నదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కనీస విద్యార్హతలు లేనివారిని ఉపాధ్యాయులుగా నియామకం చేయాలనడాన్ని వారు వ్యతిరేకించారు. ఉపాధ్యాయులపై గ్రామ పెత్తందార్లకు పెత్తనమివ్వడాన్ని నిరసించారు. కమిటీ సిఫార్సుల మేరకు ప్రవేశపెట్టిన విద్యాబిల్లును ఉపసంహరించుకొనేంత వరకు ఉద్యమాలు చేపడతామని చెప్పారు.

కడపలో ప్రదర్శన-ధర్నా

రామకృష్ణారావు కమిటీ సిఫార్సులను వెంటనే రద్దు చేయాలని కోరుతూ యు.టి.యఫ్. నాయకత్వంలో ఉపాధ్యాయులు ప్రదర్శన నిర్వహించారు. రవీంద్రనగర్‌లోని వివేకానంద పాఠశాల వద్ద నుండి పాతబస్‌స్టాండు, ఉమెన్స్ కాలేజీ మీదుగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి డి.ఇ.ఓ.కు వినతిపత్రాన్ని సమర్పించారు. అక్కడ నుండి జిల్లా పరిషత్‌కు వెళ్లి ఛైర్మన్ డాక్టర్

కృష్ణా జిల్లా బందరు పట్టణ ధర్నా

తులసిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. తరువాత కోటిరెడ్డి సర్కిల్ మీదుగా సాయిబాబా థియేటర్, ఏడు రోడ్ల మీదుగా జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 300మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకృష్ణారావు కమిటీ సిఫార్సులు అమలు పరిస్తే పోరాటం తీవ్రతరం చేయవలసివస్తుందని యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి 21.8.95న కడప కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా శిబిరంలో ప్రసంగిస్తూ చెప్పారు. కమిటీ సిఫార్సులు ఆమోదిస్తే విద్యారంగం సంక్షోభంలో పడిపోతుందన్నారు.

యు.టి.యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎ.చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీ బీరం సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ సి.కృష్ణంరాజు, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ దొండపాటి రామిరెడ్డితోపాటు పలువురు యు.టి.యఫ్. నాయకులు ప్రసంగించారు.

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ధర్నా

గిరిజన పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యు.టి.యఫ్. కృషి

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల వారితో 14.8.95 నుండి 25.8.95 వరకు ఢిల్లీలో జరిగిన సెమినార్‌కు యు.టి.యఫ్. తూర్పు గోదావరిజిల్లా కార్యదర్శి శ్రీ డి.యన్.మూర్తి హాజరై గిరిజన విద్య గిరిజన విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలు, నిర్వహణ మొదలైన విషయాలపై జరిగిన చర్చలలో పాల్గొన్నారు. తూర్పుగోదావరిజిల్లా యందలి ఆశ్రమ పాఠశాలల పనితీరు నిర్వహణను యన్.ఐ.ఇ.పి.ఎ. అధికారులు అభినందించారు.

మే 7,8 తేదీలలో గిరిజన సంక్షేమ డైరెక్టరు హైదరాబాద్‌వారితో ఏజన్సీ సమస్యలపై రాష్ట్రసంఘ సహకారంతో డి.యన్.మూర్తి రాయబారాలు జరిపారు. 16.5.95, 5.9.95 తేదీల మధ్య మొత్తం 15సార్లు ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ.వారితోను, జిల్లా గిరిజన సంక్షేమాధికారి, జిల్లా


కృష్ణా జిల్లా గంపల గూడెం ధర్నా

విద్యాశాఖాధికారి గార్లను కలిసి ముఖ్యమైన విషయాలపై జరిపిన చర్చలలో శ్రీయుతులు డి.యన్.మూర్తి, ఇ.డేవిడ్, పి.సత్యనారాయణ, బి.జాన్‌బాబు, యల్.లక్ష్మయ్య, వి.శేషగిరిరావు దామోదరరావు, యస్.సుగుణాకర్, జి.వెంకటేశ్వర్లు మొదలగు ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

3.8.95న యు.టి.యఫ్.జిల్లాశాఖ యిచ్చిన నోటీసుకి స్పందించిన ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఎ. రంపచోడవరంవారు 9.9.95న సమన్వయ సమావేశం ఏర్పాటచేసి షుమారు 50సమస్యలపై చర్చలు జరిపి ముఖ్యమైన నిర్ణయాలు ప్రకటించారు.

సీనియారిటీ లిస్టులు ప్రకటించుటకు, 8-16సం॥ల స్కేలు 1.7.92 నుండి అమలు చేయుటకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులే

ప.గో. జిల్లా అత్తిలి ప్రదర్శన

అందరి సెలవు మంజూరు చేయుటకు యార్లగడ్డ ఉన్నత పాఠశాలకు గుర్తింపు, రాజఒమ్మంగి ఏరియాలో మరొక ఉన్నత పాఠశాల ఏర్పాటుకు, స్టేషనరీ త్వరలో యిచ్చుటకు, 1994-95 వేసవి సెలవలలో పనిచేసిన వారికి సంపాదిత సెలవు మంజూరుకు 5సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు బట్టలు కుట్టించుటకు, అధికారులు అడ్డతీగల వచ్చి ఫుడ్‌బిల్స్ మంజూరు చేయుటకు, 30.9.95నాటికి అందరికీ పి.ఆర్.సి. అమలు చేయుటకు-యింకా పలువ్యక్తిగత సమిష్టి సమస్యలను పరిష్కరించుటకు నిర్ణయాలు గైకొనబడ్డాయి.

అయినా యింకా పరిష్కరింపబడని గిరిజన విద్యావికాస కేంద్ర ఉపాధ్యాయుల నోషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ప్రమోషన్ రూల్సు లాంటి సమస్యలపై నిర్విరామంగా కృషిజరుగుతుందని శ్రీ డి.యన్.మూర్తి తెలియజేశారు.

మండల పట్టణ కేంద్రాలలో ధర్నాలు

చిట్యాలలో : రామకృష్ణారావు కమిటీ సిఫార్సులను నిరశిస్తూ


కృష్ణా జిల్లా నాగాయ లంక ధర్నా

మండల కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు యు.టి.యఫ్. ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ధర్నా శిబిరాన్ని యు.టి.యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ పి.కృష్ణమూర్తి ప్రారంభించారు. వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు ధర్నా శిబిరాన్ని సందర్శించి, మద్దతు ప్రకటిస్తూ సందేశాలు యిచ్చారు.

ఒంగోలులో ఉపాధ్యాయ శిక్షణా శిబిరం

7వ తరగతి కొత్త సిలబస్‌పై ఉపాధ్యాయ శిక్షణా శిబిరం ఒంగోలులో ఆగష్టు 10న నిర్వహించబడింది. యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన శిబిర ప్రారంభసభలో పాఠశాల విద్యా మాజీ డైరెక్టర్ శ్రీ టి.వెంకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.


ప.గో. జిల్లా ... మండల ...

జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ డి.లక్ష్మీరెడ్డి ఆహ్వానం పలికారు. శిక్షణా శిబిరం యొక్క ఆశయాలను జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఆదినారాయణ వివరించారు.

ముఖ్యఅతిథి శ్రీ వెంకారెడ్డి ప్రసంగిస్తూ సైన్సు అంటే చేయటమని, ప్రతి ఉపాధ్యాయుడు దానిని గుర్తించాలని, ప్రయోగాన్ని చేసి విద్యార్థులచేత చేయించాలని అన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయాలని, మారిన సిలబస్‌పై ఉపాధ్యాయులు జిల్లాలో చేపట్టే యిలాంటి అకడమిక్ కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం వుంటుందని హామీ యిచ్చారు.

జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ టి.సదాశివయ్యశెట్టి ప్రయోజనాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు యు.టి.యఫ్.ని అభినందించారు. జిల్లా పరిషత్ యాజమాన్యంలోని 6,7తరగతులు బోధించే ఉపాధ్యాయులకు మండల ఉపాధ్యాయుల టి.ఎ. సెంటర్ల

ప.గో. జిల్లా దేవరపల్లి మండల ధర్నా

వలె ప్రతినెల ఉపాధ్యాయ సెంటర్లు నిర్వహిస్తామని, వాటికి హాజరయ్యేవారికి ఒ.డి. ఇస్తామని చెప్పారు.

యు.టి.యఫ్. రాష్ట్ర అకడమిక్ సెల్ డైరెక్టర్ శ్రీ టి.జి.సంజీవరావు సైన్సు బోధనలో తీసుకోవలసిన జాగ్రత్తలను, 7వ తరగతి సైన్సు పాఠ్యపుస్తకంలో దొర్లిన పొరపాట్లను వివరించారు. మైనంపాటి డి.ఐ.యి.టి. లెక్చరర్ శ్రీ ఐ. ప్రసన్నాంజనేయులు, రిటైర్డు హెడ్మాష్టర్ శ్రీ జి. యస్.బాలకృష్ణమూర్తి, యు.టి.యఫ్. అకడమిక్ సెల్ సెక్రటరీ శ్రీ యం.ఎ.కె.దత్ సందేశాలు యిచ్చారు. శ్రీ కె.వెంకటరావు వందన సమర్పణ చేశారు.

శిక్షణా తరగతులు పూర్తయిన తరువాత జరిగిన రిసోర్స్ పర్సన్స్ చర్చలలో శ్రీయుతులు కె.పేరయ్య (డైట్ లెక్చరర్), టి.రమణయ్య,


ప.గో. జిల్లా పెనుగొండ మండల ధర్నా

కె.కోటేశ్వరరావు, యన్.శ్రీనివాసాచారి, (జిల్లా సైన్సు సెంటర్ అధికారి), జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు 50మంది పాల్గొన్నారు. ఆగష్టు 25,26తేదీలలో జిల్లాలోని 20కేంద్రాలలో శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

ప్రత్యక్షచర్యకి నోటీసు

నరసాపురం మునిసిపాలిటీ యాజమాన్యం క్రింద పనిచేయుచున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించక యాజమాన్యం తాత్సారం చేస్తున్నది. యు.టి.యఫ్. పట్టణ బాధ్యుల వ్రాత పూర్వకమైన విజ్ఞప్తిని యాజమాన్యం నిర్లక్ష్యం చేసింది. ఎట్టకేలకు 15.9.95నాటికి పరిష్కరిస్తామని హామీ యిచ్చింది. ఆ తేదీనాటికి పరిష్కరించని యెడల దశలవారీ ఆందోళనా కార్యక్రమం చేపట్టగలమని యు.టి.యఫ్. పట్టణశాఖ పక్షాన నోటీసు యిచ్చినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.పి.రాజు తెలియజేశారు.

ప.గో. జిల్లా ఉండ్రాజవరం ధర్నా

సింగరాయకొండలో శిక్షణా తరగతులు

7వ తరగతి సైన్సు, గణితం బోధించు ఉపాధ్యాయులకు సెప్టెంబరు 6,7తేదీలలో స్థానిక ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం హాలులో శిక్షణ తరగతులు నిర్వహించబడినవి. స్థానిక యం.ఇ.ఓ. శ్రీ సి.సంజీవరావు తరగతులు ప్రారంభించారు.

శ్రీకె.మాలకొండయ్య కోర్సు డైరెక్టరుగాను, శ్రీ యస్.వెంకటరావు ఆర్గనైజరుగాను వ్యవహరించి తరగతులను క్రమశిక్షణతో నిర్వహించారు. శ్రీయుతులు డి.సిహెచ్. కోటయ్య, యం.శ్రీనివాసులు, యం.కోటయ్య, జె.కేశవరాజు రిసోర్సు పర్సన్స్‌గా వ్యవహరించి విషయాలను చక్కగా వివరించారు. తరగతులకు 22మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. వారు శిక్షణా తరగతులు ప్రయోజనకరంగా వున్నవని చెప్పారు. వారికి ఆ రెండు రోజులకు డి.ఇ.ఓ.గారు ఒ.డి. ఉత్తర్వులు యిచ్చారు.


ప.గో. జిల్లా అత్తిలిలో ప్రదర్శన

పరుచూరులో శిక్షణాతరగతులు

యు.టి.యఫ్. పరుచూరు మండలశాఖ ఆధ్వర్యంలో 7వ తరగతి గణితం, సైన్సు బోధించు ఉపాధ్యాయులకు సెప్టెంబరు 6,7తేదీలలో పరుచూరులో శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. శిక్షణా తరగతులను యం.డి.ఓ. శ్రీ మదన్‌మోహన్ ప్రారంభించారు. రిసోర్సు పర్సన్స్‌గా శ్రీయుతులు సిహెచ్.బాబూరావు, కె.ఆంజనేయులు, కె.జె.జయరాజ్, కె.శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ శిక్షణా తరగతులకు పరుచూరు, కారంచేడు, ఇంకొల్లు, సంతమాగులూరు, యద్దనపూడి మండలాలకు చెందిన 20మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముగింపు సమావేశమునకు పరుచూరు యస్.బి.ఐ. మేనేజరు విచ్చేసి యు.టి.యఫ్.ని అభినందించి, తరగతులలో పాల్గొన్నవారికి ఒ.డి.సర్టిఫికెట్స్ అందజేశారు.



ప.గో. జిల్లా నల్లజర్ల మండల ధర్నా

హక్కులకై పోరాడుతూనే బాధ్యతల్ని గుర్తించాలి

ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైనదని ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత వుందని గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ సి.ఉమామహేశ్వరరావు అన్నారు. ముప్పాళ్ల మండలం మాదల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 38సం॥లుగా పనిచేసి ఇటీవల ఉద్యోగవిరమణ చేసిన శ్రీ పంగా వెంకటేశ్వరరావు (యు.టి.యఫ్. మండలశాఖ అధ్యక్షులు), శ్రీ రావిపాటి సీతారామయ్యలకు 26.8.95న ఏర్పాటు చేసిన సన్మానసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగవిరమణ చేసిన ఉపాధ్యాయులను ఆయన దుశ్శాలువతో సత్కరించారు. రిటైరైన ఉపాధ్యాయులు అక్షరదీప్తి కార్యక్రమంలో ముందుండాలని కలెక్టరుగారు కోరారు.



తూ.గో. జిల్లా అమలాపురం పట్టణ ధర్నా

స్థానిక శాసనసభ్యులు శ్రీమతి పుతుంబాక భారతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపే ఈ సన్మానసభ అని అన్నారు. ఉపాధ్యాయులు గ్రామస్థుల మన్ననలు పొందగలగడం అభినందనీయమన్నారు. సభకు ముప్పాళ్ల మండలాధ్యక్షుడు శ్రీగోగినేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

యు.టి.యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎ.వెంకటస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులు హక్కుల కొరకు పోరాడుతానే బాధ్యతలు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.జోజయ్య మాట్లాడుతూ శ్రీ పంగాని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు చురుకైన కార్యకర్తలుగా తయారు కావాలని కోరారు. సన్మానగ్రహీత శ్రీ వెంకటేశ్వరరావు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ప.గో. జిల్లా చాగల్లు మండల ధర్నా

ఇంకా ఈ సన్మానసభలో యు.టి.యఫ్. నాయకులు శ్రీ వి.విశ్వనాథం, శ్రీ యం.రాయన్న, శ్రీ టి.అంజిరెడ్డి, పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. సన్మాన గ్రహీతలను ఉపాధ్యాయులు అభిమానులు, పెద్దలుపూలమాలలతో సత్కరించారు.

ఖమ్మంలో రిసోర్సు పర్సన్స్‌కి శిక్షణా తరగతులు

6,7 తరగతులలో నూతన సిలబస్ ప్రకారం గణితం, విజ్ఞానశాస్త్రం పాఠ్యగ్రంథాల బోధనకు అవసరమైన టీచింగ్ ఎయిడ్స్ తయారీ మరియు బోధనా పద్ధతులపైన అవగాహన కొరకు సెప్టెంబర్ 9,10,11 తేదీలలో ఖమ్మంలో ఒక వర్క్‌షాపు నిర్వహించబడింది. యు.టి.యఫ్. అకడమిక్ సెల్ ఖమ్మంజిల్లాశాఖ నిర్వహించిన ఈ శిబిరాన్ని

తూ.గో. జిల్లా అడ్డ తీగలలో ప్రదర్శన

జిల్లా కలెక్టర్ శ్రీ యన్.నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన టీచింగ్ ఎయిడ్స్ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టరుగారు యు.టి.యఫ్. కృషిని అభినందించారు. ప్రారంభోత్సవం కార్యక్రమానికి అకడమిక్ సెల్ రాష్ట్రకన్వీనర్ శ్రీ యం.ఎ.కె.దత్, డైట్ లెక్చరర్ శ్రీ సుదర్శన్‌రెడ్డి, యం.డి.ఒ. శ్రీ సూర్యప్రకాశరావు ప్రభృతులు పాల్గొన్నారు.

జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 46మంది ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్‌గా మూడురోజులపాటు శిక్షణ పొందినారు. గణితం, విజ్ఞానశాస్త్రం, పాఠ్యగ్రంథాలలోని లోపాలను గుర్తించి వాటికి సవరణలు ప్రతిపాదించడం ఈ శిబిరంలో ప్రత్యేకత. శ్రీయుతులు వి.మురళీమోహన్, పి.అజయకుమార్, వి.నరసింహారావు, యల్.వి.రెడ్డి, సిహెచ్.చిట్టెమ్మ, దుర్గాభవాని, కృష్ణమూర్తి, జయంతిరావు, యం.వెంకటేశ్వర రావు మొదలగువారు శిబిరంలో బోధకులుగా వ్యవహరించారు.

తూ.గో. జిల్లా అయినవిల్లి మండల ధర్నా

అతిత్వరలోనే జిల్లాలోని కొన్ని కేంద్రాలలో శిక్షణా శిబిరాలు ఏర్పాటుచేసి, ఇక్కడ శిక్షణ పొందిన వారు రిసోర్సు పర్సన్స్‌గా వ్యవహరించబోతున్నారు. శిబిరంలో పాల్గొన్నవారందరికీ జిల్లాశాఖ భోజనవసతి కల్పించింది. శిక్షణపొందిన వారికి డి.ఇ.ఒ.గారు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించారు.

యు.టి.యఫ్. జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.కృష్ణయ్య, కార్యదర్శులు శ్రీ కె.శ్రీనివాసులు, శ్రీ శ్రీరామ్ శిబిరాన్ని నిర్వహించారు.

నందిగం మండలంలో ఉద్యమ తరగతులు

సెప్టెంబర్ 24,25తేదీలలో శ్రీకాకుళంజిల్లా నందిగం మండలం, పెద్దలవునిపల్లి గ్రామంలో యు.టి.యఫ్.కార్యకర్తలకు ఉద్యమ తరగతులు నిర్వహించబడ్డాయి. టెక్కలి, సంతబొమ్మాలి, నందిగాం మండలాలకు



తూ.గో. జిల్లా రాజమండ్రీ పట్టణ ధర్నా

చెందిన ముఖ్యకార్యకర్తలు 25మంది ఈ తరగతులకు హాజరయ్యారు. నందిగాం మండల యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ జె.చంద్రశేఖరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. 24వ తేది ఉదయం 'భారతదేశ ఆర్థిక పరిస్థితులు' అనే అంశాన్ని యు.టి.యఫ్.జిల్లా అధ్యక్షులు శ్రీ గూన అప్పారావు బోధించారు. మధ్యాహ్నం 'జాతీయ సమైక్యత-సవాళ్లు' అనేఅంశాన్ని సి.ఐ.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ యం.ప్రభాకరరావు బోధించారు. 25వ తేదీ 'భారతదేశం-లౌకికతత్వం' అనే అంశాన్ని శ్రీ జి.అప్పారావు బోధించగా మధ్యాహ్నం 'యు.టి.యఫ్. ఉద్యమ చరిత్ర' అనే అంశాన్ని యు.టి.యఫ్. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డేపల్లి మోహన్‌రావు చెప్పారు. శ్రీ కె.గున్నయ్య వందన సమర్పణతో తరగతులు ముగిశాయి.



తూ.గో. జిల్లా బిక్కవోలు మండల ధర్నా

ఉమ్మడి సీనియారిటీ ప్రకారం పదోన్నతి -యు.టి.యఫ్.హర్షం

ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికపై బి.యిడి. అర్హతలుగల సెకండరీగ్రేడు టీచర్లు 56మందికి బి.యిడి. టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ శ్రీకాకుళం జిల్లా పరిషత్ యాజమాన్యం సెప్టెంబరు 16వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 38సోషల్ పోస్టులు, 12 సైన్సుపోస్టులు, 6 లెక్కల పోస్టులు భర్తీ అయ్యాయి. అలాగే ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదికపై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 10 సైన్సు పోస్టులు 5 లెక్కల పోస్టులు పదోన్నతిపై భర్తీ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి.సుదర్శనరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంవత్సరం జనవరి 9వ తేదీన యు.టి.యఫ్. జరిపిన ప్రత్యక్షచర్య సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారం అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించినందులకు యు.టి యఫ్. జిల్లాశాఖ హర్షం ప్రకటించింది.

తూ.గో. జిల్లా కోటనందూరు మండల ధర్నా

సన్మానం

5.9.95నాడు గురుపూజోత్సవ సందర్భంగా చిట్యాల మండల పరిషత్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయిన శ్రీ వి.యాదగిరి, శ్రీమతి ఐ.అన్నమ్మ, శ్రీమతి పి.లీలాబాయి, శ్రీ కె.పూర్ణయ్య, శ్రీ సిహెచ్.యాదగిరిగార్లను మండలపరిషత్ అధ్యక్షులు శ్రీ గంట్ల దయాకర్‌రెడ్డి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ సర్పంచ్ శ్రీ వేలుపల్లి భిక్షపతి, మండల ఉపాధ్యక్షురాలు శ్రీమతి వెలిమినేటి కళమ్మ, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలంలో గురుపూజోత్సవం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా, తత్త్వవేత్తగా, రచయితగా, రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా చేసిన సేవలు



తూ.గో. జిల్లా రాజోలు మండల ధర్నా

మరువరానివని, మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని భద్రాచలం ఆర్.డి.ఓ. శ్రీ వెంకట్రామిరెడ్డి యు.టి.యఫ్. భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో 5.9.95 గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ చెప్పారు. సభ యు.టి.యఫ్. జిల్లా కార్యదర్శి శ్రీ టి.వెంకటరావు అధ్యక్షతన జరిగింది.

యు.టి.యఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వెంకటస్వామి ప్రసంగిస్తూ డాక్టర్ రాధాకృష్ణన్ విద్యకి విరివిగా నిధులు కేటాయించాలని సిఫార్సులు చేసినప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి కేటాయింపులు క్రమంగా తగ్గిస్తూ ప్రైవేటుసంస్థలకు అప్పజెప్పే స్థితికి దిగజార్చడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఉద్యమించాలని ఆయన చెప్పారు.

తూ.గో. జిల్లా అడ్డతీగల మండల ధర్నా

ఖమ్మంజిల్లా యు.టి.యఫ్. అధ్యక్షులు శ్రీయన్.నారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులలో వృత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు జిల్లాలో యు.టి.యఫ్. అకడమిక్ సెల్ కృషిచేస్తున్నదని చెప్పారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా సేవలు చేసి రిటైరైన 9మంది ఉపాధ్యాయులకు, ఉత్తమసేవలందించిన మరి ఇద్దరు ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. సన్మానం పొందిన ఉపాధ్యాయులు శ్రీయుతులు సత్యనారాయణమూర్తి, శ్రీరాములు, పెరుమాళ్ళు, యస్.రాధా కృష్ణమూర్తి, పి.విశ్వనాథం. పి.అనంతాచార్యులు, కె.రామచంద్రయ్య, పి.పురుషోత్తం, కె.డి. కృపావరం, కె.పార్థసారధి, శ్రీమతి ఊర్మిళ.

ఇంకా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాల్లో ఖమ్మంజిల్లా ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు సహాయ అధికారి శ్రీ బి.జి.తిలక్, భద్రాచలం డి.యస్.పి. శ్రీ సి.శ్యాంప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సత్య నారాయణ

తూ.గో. జిల్లా కాజులూరు మండల ధర్నా

మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తి మరియు యు.టి.యఫ్.జిల్లా కార్యదర్శులు శ్రీయుతలు యస్.డి.జియాఉద్దీన్, సిహెచ్.రవి, ఐ.జగపతిరావు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి శ్రీ యస్.డి.జియాఉద్దీన్ వక్తలను వేదికపై పిలువగా భద్రాచలం ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ శ్రీ పి.లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

అనకాపల్లిలో గురుపూజోత్సవం

యు.టి.యఫ్.అనకాపల్లి పట్టణశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర హిందీ ప్రచారసభ పురస్కారము పొందిన శ్రీ కె.సన్యాసిరావు, రిటైర్డు వ్యాయామోపాధ్యాయులు శ్రీ యం.ఆర్.సి.రెడ్డిగార్లకు సన్మానాలు జరిగాయి. సభకు యు.టి.యఫ్. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.యస్.యన్.శాస్త్రి అధ్యక్షత వహించారు.

తూ.గో. జిల్లా తుని పట్టణశాఖ ధర్నా

యు.టి.యఫ్. నాయకులు శ్రీయుతులు కె.రాఘవరావు, పి.సుబ్రహ్మణ్యం, బి.సుబ్బారావు, సి.ఆడమ్స్ ప్రసంగించారు.

ఈ సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీలో విజేతలకు శ్రీ ఆంద్ర సత్యనారాయణమూర్తి బహుమతి ప్రదానం చేశారు.

దాచేపల్లిలో గురుపూజోత్సవం

గురుపూజోత్సవం సందర్భంగా 5.9.95న యు.టి.యఫ్. దాచేపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో రిటైరైన శ్రీ యస్.నంబులయ్యగారికి, మాదినపాడు యు.పి.స్కూలులో 7వ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు శ్రీ జె.లక్ష్మీనారాయణగారికి సన్మానం జరిగింది. సభకి యు.టి.యఫ్. గుంటూరుజిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.విశ్వనాథం అధ్యక్షత వహించారు. శ్రీ నంబులయ్య గారికి యు.టి.యఫ్. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీయం. రాయన్న శాలువా గప్పి సత్కరించారు. శ్రీ



తూ.గో. జిల్లా ఐ. పోలవరం మండల ధర్నా

లక్ష్మీ నారాయణని మండల ఉపాధ్యక్షురాలు శ్రీమతికొప్పుల సుబ్బమ్మ శాలువతో సత్కరించారు. కొత్తగా నియమింపబడిన ఉపాధ్యాయుల్ని అభినందిస్తూ యు.టి.యఫ్. నాయకులు శ్రీ జి.కిరీటరెడ్డి, శ్రీ పి.నాగిరెడ్డి, శ్రీ యస్.కోటేశ్వరరావు ప్రసంగించారు.

తొలుత యు.టి.యఫ్. మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం.ఎ.రహమాన్ సభికులకు స్వాగతం పలికారు. శ్రీ కె.స్టివెన్‌బాబు వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

అభినందనలు

ఉయ్యూరు మండల పరిషత్ కాటూరు బాలుర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని యు.టి.యఫ్. కార్యకర్త శ్రీమతి



తూ.గో. జిల్లా కాకినాడ రూరల్‌శాఖ ధర్నా

వి.మేరీహెలీసమ్మ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయి 5.9.95న బందరులో సన్మానం పొందినది. ఈ సందర్భంగా యు.టి.యఫ్. ఉయ్యూరు మండలశాఖ అభినందనలు తెలియజేస్తున్నది.

సన్మానం

ప్రకాశంజిల్లా పొన్నలూరు హైస్కూలులో గ్రేడు। హిందీపండితులుగా పనిచేయుచున్న శ్రీ బి.వి.రమణయ్య జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయి 5.9.95న సన్మానింపబడినారు. పాఠశాలలో ఉత్తీర్ణతాశాతం పెంచేందుకు, పాఠశాల భౌతిక వనరుల్ని పెంచేందుకు శ్రీ రమణయ్య విశేషంగా కృషిచేశారు. ఉద్యమపరంగా వీరు యు.టి.యఫ్. పొన్నలూరు మండలశాఖ అధ్యక్షులు సన్మానం పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని యు.టి.యఫ్. జిల్లాశాఖ వారిని అభినందిస్తున్నది.

తూ.గో. జిల్లా మారేడు మిల్లి ధర్నా

సన్మానం

గురుపూజోత్సవం సందర్భంగా ఇటీవల పదవీ విరమణ చేసిన మునిపల్ ఉపాధ్యాయులు శ్రీయుతులు యం.వి.చలపతిరావు, డి.రాజారావు, శ్రీమతి జి.హేమలతగార్లకు పట్టణ కేంద్రోపాధ్యాయ సంఘంవారు ఉచితరీతిని సత్కరించారు. సన్మానితుల సేవలను వివరిస్తూ శ్రీయుతులు నరసింహరాజు, డి.రామకృష్ణంరాజు, శ్రీమతి పి.బి. వి.సుందరమ్మ, జె.వి.పీటర్‌సన్ ప్రసంగించారు.

సన్మానం

గురుపూజోత్సవంనాడు ఇటీవల రిటైరైన శ్రీ టి.నారాయణ రెడ్డిగారిని యు.టి.యఫ్. యం. నగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ



తూ.గో. జిల్లా తుని మండల శాఖ ధర్నా

కె.రఘుపతిరెడ్డి, అలాగే శ్రీ కె.బుచ్చిరావుగారిని జిల్లా కార్యదర్శి శ్రీ యస్.కృష్ణయ్య దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు కె.రాఘవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీ వి.విజయకుమార్ పాల్గొని సందేశాలు యిచ్చారు. సభ యు.టి.యఫ్. మండలశాఖ అధ్యక్షులు శ్రీ బి.కేశవులు అధ్యక్షతన జరిగింది.

జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన భీమరాజు

పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి రిటైరైన శ్రీ కె.భీమరాజు జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే ప్రజల సహకారం

తూ.గో. జిల్లా కాట్రేని కోన మండల ధర్నా

తప్పక వుంటుంది -అని భీమరాజుగారి దృఢవిశ్వాసం, భీమరాజుగారి సేవాభావం, సోదర ఉపాధ్యాయులతో ఆయన సత్సంబంధాల కారణంగా వారి నుండి పొందిన సహకారం, ప్రజల సహకారంతో పాఠశాల భౌతిక పరిస్థితులను అభివృద్ధి పరచి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దగలిగారు.

భీమరాజు గారికి 1975లో జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గారిచే శృంగవృక్షం గ్రామంలో పౌరసన్మానం జరిగింది. 1993 సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. 1995లో జాతీయస్థాయి అవార్డు లభించింది. అవార్డుల కొరకు పనిచేయడంగాక అంకితభావంతో పనిచేయడం వలన అవార్డులు వరించి వచ్చాయని భీమరాజుగారి కృషిని చూసినవారు నమ్ముతారు.

తూ.గో. జిల్లా పామర్రు మండల ధర్నా

ఉత్తమ ఉపాధ్యాయుడు ఇక్కుర్తి

చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం కె.సి.ప్రాథమిక పాఠశాలలో 39 సంవత్సరములు ఉపాధ్యాయునిగా పనిచేసి 30.6.95న పదవీ విరమణ చేసిన శ్రీ ఇక్కుర్తి శ్రీశైలరావు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయబడి గుంటూరు కలెక్టరుగారిచే సన్మానము, ప్రశంసాపత్రం పొందారు. వీరు మంచి వ్యక్తిగా, మంచి ఉపాధ్యాయునిగా ప్రజల మన్ననలను పొందియున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మల్లన్న

మహబూబ్‌నగర్‌జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో గ్రేడ్-I తెలుగు పండిట్‌గా పనిచేయుచున్న శ్రీ మల్లన్నగారికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు లభించింది. వీరు వెనుకబడిన

తూ.గో. జిల్లా సామర్థ కోట మండల ధర్నా

విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులను నిర్వహిస్తున్నారు. నల్లమల. మన్ననూర్ గిరిజన ప్రాంతంలోని చెంచువారికి, సుగాలీలకు ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యాభివృద్ధికి కృషి చేశారు.

ప్రత్యక్షచర్యకి నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటీ యాజమాన్యంలో ఉపాధ్యాయుల జనరల్ వ్యక్తిగత సమస్యలు పరిష్కరించవలసిందిగా యు.టి.యఫ్. పట్టణశాఖ మునిసిపల్ కమీషనర్‌గారికి విజ్ఞప్తి చేసియున్నది. కాని యాజమాన్యం నిర్లక్ష్యవైఖరితో సమస్యల పరిష్కారానికి సంసిద్ధంకాని కారణంగా 20.9.95లోగా పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, అలా పరిష్కరించిన యెడల 21.9.95నుండి ప్రత్యక్షచర్య జరుపుతామని యు.టి.యఫ్. పటణశాఖ నోటీసు యిచ్చింది.

తూ.గో. జిల్లా కడియం మండల ధర్నా

సంపాదక లేఖలు

ఆర్యా!

నేను 1980లో ఒకస్కీము ద్వారా 1328నెంబరుకు రు.116/-లు చెల్లించి జీవిత చందాదారునిగా చేరివున్నాను. 93లో రిటైరు అయినాను. మీరు చేసిన జీవిత చందాప్రకటన చూసి కైకలూరు మండల ప్రధాన కార్యదర్శి ద్వారా కొఅవ రు.134/- చెల్లించి వున్నాను. తిరిగి న్యూస్‌ప్రింటు ధర పెరిగిన విషయం గమనించి మరొక రు.50/-పంపుచున్నాను. దీనితో నేను రు.300/-లు పంపియున్నాను.

పెరిగిన ప్రింటింగ్, పేపరు ధరలు మాకు తెలియనివికావు. భవిష్యత్‌లో పెరిగిన మేరకు ఎంతయినా చందా అదనంగా చెల్లించుటకు సిద్ధముగా వున్నాను. దయచేసి 15సం॥రాలు నిండిన వెంటనే పత్రిక నిలపుదల చేయవద్దని కోరుచున్నాను.

ఎ.రాఘవేంద్రరావు
ఉలిపాలెం. కృష్ణాజిల్లా.

తూ.గో. జిల్లా పెద్దాపురం మండల ధర్నా

పాఠకుల అభిప్రాయాలు

క్రొత్తగా వచ్చిన మహిళా పాలకులకు స్వాగతం చెపుతూ చక్కని కార్టూను, సరైన సంపాదకీయం వ్రాసి జూలై పత్రిక తగిన విధంగా తీసుకువచ్చి నందుకు అభినందనలు. జి.యస్.ప్రసాద్, పాలకొల్లు.

జూలై నెల ముఖచిత్రం చాలాబాగుంది. రిటైరుమెంటు అవగాహన చాలాబాగుంది. జనాభా నియంత్రణ కూడా చాలా బాగుంది. రచయితలకు అభినందనలు. యస్.మల్లిఖార్జునరావు, పోలుకొండ.

జూలై నెల. కథలు. గేయాలు ఎంతో ప్రయోజనాత్మకంగా వున్నాయి.
పి.శ్రీహరి, నెల్లూరు.

ఆగష్టు ముఖచిత్రం, సంపాదకీయం. నేటి పత్రికారంగ పరిస్థితి స్పష్టంగా వివరించాయి. శ్రీ బంధోపాధ్యాయ స్నాతకోపన్యాసం.

తూ.గో. జిల్లా గండేపల్లి మండల ధర్నా

ప్రబోధాత్మకంగా, సరళీకృత విధానాల ప్రమాదకర ధోరణులు అద్భుతంగా వివరించారు. అది పత్రికకే హైలైట్. బత్తిని చంద్రయ్య, వరంగల్,

సెప్టెంబరు సంచికలో అచ్చుతప్పులు ఎక్కువగావున్నాయి. చివరికి సంపాదకీయాన్ని కూడా ఇవి వదలలేదు. పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోండి. కె.బి.రామారావు, మామిడికుదురు.

బదిలీలు కావాలా ?

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు : శ్రీ ఎ.సత్యనారాయణరెడ్డి సెకండరీ గ్రేడు అసిస్టెంటు యం.పి.స్కూలు, ఆత్కూరు, జి.కొండూరు మండలం

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు: యస్.కృష్ణారావు యం.పి.యు.పి.స్కూలు కర్తలపాలెం, సోంపేట మండలం శ్రీకాకుళం జిల్లా.

కృష్ణాజిల్లాకు: కె.శామ్యూల్ సెకండరీ గ్రేడు భోగాపురం. పెదవేగి

తూ.గో. జిల్లా వై. రామవరం ప్రదర్శన

మండలం, పశ్చిమగోదావరిజిల్లా

విశాఖపట్నం జిల్లాకు : పి.లక్ష్మీకాంతం, గ్రేడు 2 పండిట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖండవల్లి పెరవలిమండలం, కృష్ణాజిల్లా.

రంగారెడ్డి జిల్లాకు : ఎ.వాణీకుమారి, సెకండరీగ్రేడు యం.పి.పి.స్కూలు. యస్.టి.రాజాపురం, రంగంపేట మండలం, తూర్పుగోదావరిజిల్లా.

నల్గొండ జిల్లాకు: శారద సెకండరీగ్రేడు అసిస్టెంటు, యం.పి.పి. స్కూలు, పెనుమాక, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

నల్గొండజిల్లాకు : యస్.వి.జె.మోహనరావు, గ్రేడు2 తెలుగుపండిట్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, తామరకొల్లు, కైకలూరు మండలం, కృష్ణాజిల్లా

తూర్పుగోదావరిజిల్లాకు : జి.సత్యసాయిశంకర్, సెకండరీగ్రేడు. యం.పి.స్కూలు. వెదుళ్ళవలస డెంకాడ మండలం. విజయనగరం జిల్లా.

తూ.గో. జిల్లా ఆత్రేయపురం మండల ధర్నా

ప్రభుత్వ ఉత్తర్వులు

86 స్కూళ్ళకు రివైజ్డ్ ఆప్షన్ యిచ్చుకొనుటకు 2 మాసాల గడువు

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Services- Revision of Pay Scales- Advance Increments sanctioned for possession or acquisition of higher qualification for the Teachers in Regrouped Pay Scales- Revision of option in Revised Pay Scales, 1986- Orders-Issued.

FINANCE & PLANNING (FW: PC.I) DEPARTMENT

G.O.Ms.No.208 Dated : 19.08.1995

Read the following :

1. G.O. Ms.No.135, Finance & Plg. (FW:PC.II) Department, dated 8.4.1993.
2. Representation dated 5.12.1994 of the P.R.Teachers Union, Hyderabad.

ORDER

In the Government Order 1st read above, orders have been issued sanctioning Advance Increments to the Teachers who acquired additional qualifications between 1.12.1982 and 30.6.1986 subject to certain conditions.

2. The Panchayati Raj Teachers Union in their representation 2nd read above, have requested to allow to revise option in Revised Pay Scales, 1986 consequent to the sanction of additional increments in Regrouped Pay Scales in terms of G.O. 1st read above as in some cases the Teachers will get benefit if they change their option in Revised Pay Scales, 1986.

3. The A.P. Revised Pay Scales Rules, 1986 provide for revision of option in case of change of date of increment of the employee or when the circumstances that existed on the date of exercise of option have materially changed by s subsequent Government order.

4. However. in the circumstances stated by the Panchayati Raj Teachers Union, the Government after careful consideration hereby order that the Teachers who got additional increment in terms of the Government Order 1st read above, be permitted to revise their option in Revised Pay Scales. 1986.

5. The revised option shall be exercised within a period of two months from the date of issue of these orders. The revised option once exercised shall be final. If any employee does not exercise his option within the stipulated period. he shall be deemed to have elected to continue to be governed by his previous option. The revised option shall be in the specimen form given in the Annexure appended to this order.

6. The pay of the employees who revised their option with reference to the above order shall be re-fixed from time to time and also in the successive revised pay scales, 1993 in accordance with the provisions of the orders issued in respect of Revised Pay Scales, 1993 in G.O. (P) No. 162, Fin. and Plg. (FW:PC.I) Dept. dt.20.5.1993 read with G.O.Ms. No.18, Finance & Pla. (FW.PC.I) Dept, dt. 19.4.1994.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

R.P. AGRAWAL,

SECRETARY TO GOVERNMENT.

ANNEXURE

FORM FOR EXERCISING REVISED OPTION UNDER THE ANDHRA PRADESH REVISED SCALES OF PAY RULES, 1986 IN TERMS OF G.O.Ms. No.208 FINANCE & PLANNING (FW: PC.I) DEPARTMENT, DATED 19.8.1995.

(*) I.....................................
holding the post of.....................................
in the scale of.....................................
in the Office of .... do hereby elect to come under the Revised Pay Scales, 1986 with effect from 1st July, 1986/date of my next increment on ....

(*) I.....................................
holding the post of.....................................
in the scale of.....................................
in the Office of .... .do hereby elect to continue to be governed with the previous option.

The option hereby exercised is final and will not be modified at any subsequent date.

Date : Signature:
Station : Name :
Designation :
Office in which employed.
Signed before me

Signature of Head of Office
(With date) (In the case of Gazetted Officers)
Signature of Another Gazetted Officer
(In the case of Gazetted Officer)

(*) To be scored out if not applicable.

Received the above declaration :

Date : Signature:
Head of Office.

(దసరా సెలవులు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధం)

PROCEEDINGS OF THE COMMISSIONER AND DIRECTOR OF SCHOOL EDUCATION : ANDHRA PRADESH : HYDERABAD

RC.NO.914/E2/95, Dated :05-09-1995.

Sub: SCHOOL EDUCATION - Common pattern of working hours and working days for all the schools in state- Mid-term holidays - Orders - Issued.

Read : 1) G.O.Ms.No.308 Edn., dt.19.2.1970.
2) From D.S.E., A.P., Hyderabad Proc.Rc.No.335/E2/78, dated 21.10.1973.

In terms of the orders issued in the references read above, the Commissioner and Director of School Education, Andhra Pradesh, Hyderabad is pleased to declare the Mid-term holidays from 24.9.95 to 5.10.1995 (both days inclusive) during the academic year, 1995-96. The last working days before the Mid-term holidays is 23.9.1995 and the Schools shall be reopened on 06-10-1995.

All the District Educational Officers in the State are therefore requested to issue immediate necessary instructions to all the institutions under all managements under their control to strictly follow the above vacation.

The receipt of these proceedings should be acknowledged.

P.SUNDER RAO,
for Commissioner and Director of School Education.

(పి.జి. అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్ల గురించి)

GOVERNMENT OF ANDHRA PRADESH
DIRECTORATE OF LOCAL FUND AUDIT,
ANDHRA PRADESH : :HYDERABAD.

Memo.ROC.No.50292/407/P3/93, dt.31.07.1995.

Sub: Establishment- Education- Advance Increments for Highdr Qualifications to teachers appointed to S.G.B.T. posts without S.G.B.T./T.T.C. training-Clarification - Regarding.

Ref : Lr.No.276/94-95, dated 26.06.1995 of P.R.T.U., Hyderabad.

The attention of Audit Officer, Local Funds, Cuddapah is invited to the subject cited and he is informed that invoice of allowing one advance increment for Graduation and one advance increment for B.Ed., qualification by Government to the teachers appointed in S.G.B.T.posts with Graduation and B.Ed., who have not undergone S.G.B.T. Training vide G.M.No.333/Ser-II-I/94-11, dated 28.06.1994 of Education Department, they may be allowed advance increments for P.G. with B.Ed., and P.G. with M.Ed., as sanctioned in G.O.Ms.No.40 Finance and Planning (F.W: PC-II) Department, dated 02-02-1993.

Sd/- **P.SAIDULU,**
DIRECTOR.

(పెన్షనర్లు జీవించియున్నారని పృవపత్రం ప్రతి నవంబరులో సమర్పించుటగురించి)

GOVERNEMTN OF ANDHRA PRADESH
ABSTRACT

Pensions - Disbursement of Pension through Public Sector Banks-submission of Life and other certificates- Amendment -Issued.

FINANCE & PLANNING (FW:PSC) DEPARTMENT

G.O.MS.NO.133 Dated :20-5-1995

Read the following:-

1. G.O. (P) No.299, .Fin & Plg. (FW.PSC.I) Dept., dated 22-08-1985.
2. G.O.No.79 Fin & Plg (FW.PSC) Dept., dated 4-3-1989.
3. From the General Secretary . A.P.State Govt. Retired Employees Association representation dated 12-9-1994.
4. From the D.T.A., A.P. Hyderabad Letter No. D2/6141/ 93. dt.31.5.1993.
5. Sri Shravan kumar. I.A.S. (Retd) former C.S.'s Letter dated 17.11.1994.

ORDER :

In the G.O. 1st read above payment of pension to the State Government Pensioners through Public Sector Banks was introduced. Subsequently in the G.O. 2nd read above it was ordered that the disbursement of pension through the Public Sector Banks shall be compulsory in respect of Pensioners of twin cities of Hyderabad and Secunderabad. Whose basic pension is more than Rs.300/ - p.m.According to para 11 of the scheme as appended to G.O. 2nd read above the Chief Accounts Officer, and Joint Director Pension Payment Office, Hyderabad is responsible for watching the receipt of the certificate Non-employment/ Re-employment. Non-marriage/Remarriage Non-drawal of D A. etc.. as have been prescribed under various Treasury/ Pension Rules.

2 While so the General Secretary. A.P. State Retired Employees Association in their representation 3rd read and other pensioners have represented that the pensioners may be permitted to submit their life and other certificates in the Banks from where they are drawing their pension as the banks are nearer to their residences it would be difficult for them to go over the joint Director. Pension Payment Offic; Hyderabad for merely handing over the life certificate etc., and that the same could be collected by the concerned bank branch itself in the month of November and send the same to the Joint Director. Pension Payment Office Hyderabad in the month of December every year duly verifying the signatures of the pensioners available in their record.

3. On the above representation the remarks of D.T.A., Hyderabad were called for. The D.T.A. in his letter 4th read above among others proposed that the Banks may be made responsible to collect the life and other certificates from the pensioners at the time of disbursement of pension during the month of November every year and to forward the same to the Joint Director. Pension Payment Office. Hyderabad in the following proforma.

Certificated that the life and other Certificates in Respect of Pensioners drawing pension from this bank have been obtained as noted below.

Sl.No. Name of the Pensioner P.P.O.No. S.B.Account No.

A meeting was held with the Bankers on 27.4.1995 to ascertain their views. During the said meeting all the bankers have agreed with the suggestions of the D.T A., A.P. Hyderabad as stipulated in para 3 above.

4. With a view to provide better facility and to avoid inconvenience to the pensioners. Govt. have decided to agree to the suggestion of the D.T.A., A.P., Hyderabad in Para 3 above and hereby order that all the Banks shall collect the life and other certificates in the month of November every year invariably and keep them ready for handing over to the Joint Director; Pension Payment Office; Hyderabad in the month of December after duly attesting them in token of verification of signature of the pensioner. The Joint Director Pension Payment Office will collect these certificates from the various Bank Branches in the month of December every year. A cyclostyled proforma will be sent to all the Bank Branches by the Joint Director. Pension Payment Office, Hyderabad which should be given to all the pensioners when they come for pension during the month of November so that they could furnish the life and other certificates then and there to the Bank Branch or any time during that month.

5. The orders issued in the G.O. 2nd read above shall be deemed to have been modified to the above extent with immediate effect.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

R.P.AGRAWAL
Secretary to Government.

పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంవత్సరచందా 1995 ఆగష్టు నెల నుండి రు.40/-కి పెరిగింది. 1995 జూలై నెలాఖరు వరకు చందా రు.30/- కట్టినవారు తిరిగి ఏమీ చెల్లించక్కరలేదు. వారందరికీ 12 నెలలు పత్రికలు పంపగలము.

1995 ఆగష్టు 1 నుండి చందా రు.30/- కట్టిన వారికి మాత్రం పత్రిక 9నెలలు మాత్రమే వస్తుంది. వారు తిరిగి రు.10/-లు చెల్లిస్తే 12 నెలలు పంపుతాం. అంతేగాని 1995 ఆగష్టు నెలకు ముందు రు.30/- చందాకట్టినవారు తిరిగి డబ్బు చెల్లించనక్కరలేదు. వారికి 12నెలలు పంపుతాము.

ఐక్య ఉపాధ్యాయ

జిల్లాలలో ధర్నా దృశ్యాలు

కృష్ణాజిల్లా విజయవాడ పట్టణ ధర్నా

గుంటూరు జిల్లా రేపల్లె ధర్నా

గుంటూరు జిల్లా బాపట్ల ధర్నా

గుంటూరు జిల్లా సత్తెనపల్లి ధర్నా



గుంటూరుజిల్లా గురజాల ధర్నా

ప్రకాశం జిల్లా చీమకుర్తి ధర్నా

ప్రకాశం జిల్లా చీరాల మండల ధర్నా

ప్రకాశం జిల్లా జె. పంగులూరు ధర్నా

ఖమ్మం జిల్లా బయ్యారం రూరల్ ధర్నా

ఖమ్మం జిల్లా దుమ్ముగూడెం మండల ధర్నా

ఖమ్మం జిల్లా తల్లాడ మండల ధర్నా

వరంగల్ జిల్లా చెర్యాల మండల ధర్నా

IUV01A344

IKYA UPADHYAYA, Regd. NO. 25433/75 OCTOBER, 1995 Regd. No. H/VJ-69/10-11

తూర్పు గోదావరి జిల్లా ప్రదర్శన దృశ్యం

గుంటూరు జిల్లా ప్రదర్శన దృశ్యం

నెల్లూరు జిల్లా ప్రదర్శన దృశ్యం

మహబూబ్‌నగర్ జిల్లా ప్రదర్శన దృశ్యం

హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల ధర్నా

నల్గొండ జిల్లా మిర్యాలగూడ సదస్సు

తూర్పు గోదావరి జిల్లా ఉద్యమ క్లాసులు

విజయనగరం జిల్లా రామభద్రపురం సదస్సు

భాగం	పేజీలు	వెల	భాగం	పేజీలు	వెల
1	400	30.00	7	380	30.00
2	400	30.00	8	340	30.00
3	400	30.00	9	280	30.00
4	400	30.00	10	384	30.00
5	400	30.00	11	240	20.00
6	400	30.00			

పై పుస్తకాలలో కావలసిన వాటి ఖరీదును యం.ఓ. చేస్తే, పోస్టుద్వారా మీరు విడిపించుకొనేలా వి.పి.పి. పెట్టి పంపగలం. రిజిష్టరుపోస్టువలె చేరుతుంది.

మేనేజరు
ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు
పాలపర్తివారివీధి, విజయవాడ - 2.

To

Sri/Smt --

Published By A. Venkataswamy on behalf of A.P. United Teachers Federation from U.T.F. Office Palapartivari Street, Vijayawada - 2, Phone : 63763 and Printed by him at Prajasakti Press, Vijayawada - 2
Editor : K. KESAVAREDDY

	మనసు ఫౌండేషన్ ఫౌం పుస్తకాల పరిశీలనాపట్టికశీ

పుస్తకం సంఖ్య	TUV01A344
పుస్తకం పేరు	[illegible] O.D
తారీఖు	30/8/2023
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	33
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	No
లేని పేజీలు	NO
తయారు చేసినది	Amrutha
పేజీలు విడదీసినది	Amrutha
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	Hema
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	No
పరిస్థితి	Good